

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 30 డిసెంబర్ 2025 | 18 పేజీలు


## అంగన్వాడీ టీచర్లపై బిఎల్ఓ బాధ్యతలు

# పెరుగుతున్న అదనపు భారం




**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్లకు బూత్ లెవల్ ఆఫీసర్ (బిఎల్ఓ)లుగా బాధ్యతలు అప్పగించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే బాలల పోషణ, గర్భిణీలు-పాలిచ్చే తల్లుల సంరక్షణ, పౌష్టికాహార పంపిణీ, ప్రీ-స్కూల్ విద్య, ప్రభుత్వ పథకాల అమలు వంటి కీలక పనులతో నిత్యం నిమగ్నమై ఉన్న అంగన్వాడీ టీచర్లపై బిఎల్ఓ విధులు అదనపు భారం అవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బిఎల్ఓలుగా ఓటర్ల జాబితాల తయారీ, ఇంటింటి సర్వేలు, కొత్త ఓటర్ల నమోదు, సవరణలు, డిలీషన్‌లు, ఎన్నికల సమయంలో ప్రత్యేక శిక్షణలు, సమావేశాలు వంటి పనులు నిర్వహించాల్సి వస్తోంది. ఇవి ఎక్కువగా ఫీల్డ్ వర్క్ కావడంతో అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల సంరక్షణకు సరైన సమయం కేటాయించలేకపోతున్నామని టీచర్లు చెబుతున్నారు.



- పిల్లల పోషణ, మహిళల సంక్షేమంపై ప్రభావం
- ఓటర్ల సర్వేలు, నమోదు పనులతో కేంద్రాలు ఖాళీ
- ఎన్నికల పనులకు ప్రత్యేక సిబ్బంది అవసరం
- అంగన్వాడీ సేవలకు ఆటంకం
- బిఎల్ఓ విధులు ఉపసంహరించాలని డిమాండ్
- ప్రభుత్వం పునరాలోచన చేయాలన్న కార్మిక సంఘాలు

2లో

## అయ్యా.. మమ్ములను కూడా

# వారసులుగా గుర్తించండి

- అలుగునూరులో తప్పుడు ఫ్యామిలి మెంబర్ సర్టిఫికేట్ వివాదం
- ఇద్దరు కుమారులు ఉన్న... ఒక్కరినే వారసుడిగా చూపిన అధికారులు
- వారసత్వ ఆస్తులపై హక్కులు కోల్పోయిన బాధిత కుటుంబం
- రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంపై ఆరోపణలు
- న్యాయం చేయాలని జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు
- తప్పు సర్టిఫికేట్ రద్దు చేసి నిజమైన వారసులను గుర్తించాలని డిమాండ్



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూరు గ్రామానికి చెందిన చిందం భూమయ్యకు ఇద్దరు కుమారులు ఉన్నారు. వారిలో ఒక కుమారుడు చిందం చంద్రయ్య కాగా, ఆయన మృతి చెందారు. మరో కుమారుడు లింగయ్య జీవించి ఉండగా రెవెన్యూ అధికారులు ఫ్యామిలి మెంబర్ సర్టిఫికేట్ జారీచేసే సమయంలో తీవ్ర నిర్లక్ష్యం చూపారని బాధిత



Prajavani Acknowledgement Receipt

Name:Ch. Laxmi
Mobile No. : 8919841715
Address:Alugunur,Alugunur,Alugunur
Village:ALUGUNUR
Mandal:THIMMAPUR
Grievance Subject:Requests

Your Grievance is Registered vide Registration no. [illegible] On29-12-2025Please keep the registration number for all future correspondence. Your Grievance is sent to COMISSIONER OF POLICE

(మిగతా 2లో)

## జగిత్యాల సబ్‌జైల్లో

# రిమాండ్ ఖైదీ మృతి



**సూర్య జగిత్యాల ప్రతినిధి**

సైబర్ క్రైమ్ కేసులో జగిత్యాల సబ్ జైలులో రిమాండ్‌లో ఉన్న నిర్మల్ జిల్లాకు చెందిన ఖైదీ కొత్వల్ కృష్ణ (43) గుండెపోటుతో సోమవారం మృతి చెందాడు. ఉదయం 8 గంటల సమయంలో గుండెల్లో నొప్పి రావడంతో జైలు సిబ్బంది వెంటనే జగిత్యాల ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై అధికారులు విచారణ చేపట్టారు.

## ప్రాణాన్ని బలి తీసుకున్న

# భూ వివాదం



- ఇద్దరు వృద్ధుల గెట్టు పంచాయతీ
- 70 ఏళ్ళ మలి వయసులో పగలు ప్రతీకారాలు
- క్షణికావేశానికి ఒక నిండు ప్రాణం బలి

**సూర్య ఓదెల**

2లో



## అంగన్వాడీ టీచర్లపై బిఎల్ఓ బాధ్యతలు

# పెరుగుతున్న అదనపు భారం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తక్కువ వేతనంతో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్లకు ఈ అదనపు బాధ్యతలకు తగిన భత్యాలు, సౌకర్యాలు కల్పించడం లేదన్న విమర్శలు కూడా ఉన్నాయి. బిఎల్ఓ విధులు నిర్వహించేందుకు ప్రయాణ ఖర్చులు, మొబైల్ డేటా, స్టేషనరీ ఖర్చులు తమ జేబు నుంచే పెట్టుకోవాల్సి వస్తోందని వారు వాపోతున్నారు. అంగన్వాడీ వ్యవస్థ పూర్తిగా మహిళలు, చిన్నారుల ఆరోగ్యం, పోషణతో ముడిపడి ఉన్నదని, ఆ కీలక సేవలకు ఆటంకం కలిగేలా ఇతర శాఖల పనులు అప్పగించడం సరికాదని కార్మిక సంఘాలు అభిప్రాయపడుతున్నాయి. బిఎల్ఓ బాధ్యతలకు ప్రత్యేక సిబ్బందిని నియమించాలని లేదా కనీసం అంగన్వాడీ టీచర్లపై ఈ భారం తగ్గించే విధంగా ప్రభుత్వం పునరాలోచన చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడీ టీచర్ల పనిభారం తగ్గించే నిర్ణయాలు తీసుకోవాలని, తద్వారా పిల్లల సంక్షేమ కార్యక్రమాలు నిరాఘాటంగా కొనసాగాలని పలువురు కోరుతున్నారు.



**అంగన్వాడీ టీచర్ల ప్రధాన బాధ్యతలు**

- పిల్లల పౌష్టికాహారం పంపిణీ
- గర్భిణీలు, పాలిచ్చే తల్లుల సంరక్షణ
- ప్రీ–స్కూల్ విద్య
- ఆరోగ్య సర్వేలు, ప్రభుత్వ పథకాల అమలు

**బిఎల్ఓగా అప్పగిస్తున్న పనులు**

- ఓటర్ల జాబితా తయారీ, సవరణ
- ఇంటింటి సర్వేలు
- కొత్త ఓటర్ల నమోదు
- ఎన్నికల శిక్షణలు, సమావేశాలు

**టీచర్ల డిమాండ్లు**

- బిఎల్ఓ బాధ్యతలకు ప్రత్యేక సిబ్బంది
- అదనపు భారం తగ్గింపు
- ప్రత్యేక భత్యాలు, సౌకర్యాలు

# అయ్యా మమ్ములను కూడా వారసులుగా గుర్తించండి

***(మొదటి పేజి తరువాయి)***

కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. బాధితుల కథనం ప్రకారం, భూమయ్య కుటుంబానికి సంబంధించిన ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లో కేవలం ఒక్క కుమారుడు లింగయ్య మాత్రమే ఉన్నట్టు అధికారులు ధృవీకరించారు. మృతి చెందిన చంద్రయ్య కుటుంబ సభ్యులను పూర్తిగా పక్కనపెట్టి, ఆయన వారసులను గుర్తించకుండా సర్టిఫికెట్ జారీ చేయడం వివాదానికి దారి తీసింది. ఈ తప్పుడు సర్టిఫికెట్ ఆధారంగా వారసత్వ ఆస్తులపై తమ హక్కులు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చంద్రయ్య సోదరుడు లింగయ్య పేరుతో మాత్రమే ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ జారీ కావడంతో, చంద్రయ్య భార్య లక్ష్మి, ఆమె పిల్లలకు రావాల్సిన చట్టబద్ధమైన హక్కులు కాలరాసినట్లయ్యాయని తెలిపారు. భూములు, ఇతర ఆస్తులపై తమ పేరు లేకపోవడంతో ఎలాంటి లావాదేవీలు జరిగినా తమకు నష్టం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ విషయంలో సంబంధిత రెవెన్యూ అధికారులను పలుమార్లు సంప్రదించినా ఫలితం లేకపోవడంతో చివరకు చంద్రయ్య భార్య లక్ష్మి జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తప్పుడు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ను రద్దు చేసి, చంద్రయ్య కుటుంబ సభ్యులను చట్టబద్ధమైన వారసులుగా గుర్తించాలని వారు కోరారు. నిబంధనలకు విరుద్ధంగా ధృవీకరణ పత్రాలు జారీ చేసిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని బాధిత కుటుంబం జిల్లా కలెక్టర్ను వేడుకుంటోంది.

# ప్రాణాన్ని బలి తీసుకున్న భూ వివాదం

**సూర్య ఓదెల**

భూవివాదం లో చోటు చేసుకున్న గట్టు పంచాయితీ ఒక రైతు ప్రాణాన్నే బలిగొంది. పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కనగర్తి గ్రామంలో భూమి పంచాయతీలో ఇద్దరు రైతులు గొడవపడి ఒకరిపై ఒకరు దాడి చేసుకున్న ఘటనలో ఓ రైతు అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. వివరాల్లోకి వెళితే కనగర్తి గ్రామానికి చెందిన ఆది రాజయ్య (తండ్రి మల్లయ్య) అదే గ్రామానికి చెందిన ఆది రాజయ్య (తండ్రి ఐలయ్య)లకు చెందిన వ్యవసాయ భూమి పక్క పక్కనే ఉండడంతో గట్టు పంచాయతీ నడుస్తోంది. ఇద్దరి భూముల మధ్యనున్న గెట్టు విషయంలో పలుమార్లు గొడవలు జరిగినవి. ఇట్టి విషయంలో పలుమార్లు కుల పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీ కూడా జరిగినవి. అదే



విధముగా గత నెల క్రితం మృతుడు రాజయ్య పొలంలో నున్న గడ్డిని కాల్చగా ఆ వేడికి, ప్రక్కనున్న ఆది రాజయ్య తండ్రి పేరు ఐలయ్య భూమిలోనున్న కందిపంట కొంత కమిలి కాలిపోయింది. ఇట్టి భూ తగాదాలు కొనసాగుతున్న క్రమంలో సోమవారం రోజు పొలం వద్దనే ఇరువురు రైతులు కలవడంతో నేరస్థుడు రాజయ్యను తండ్రి పేరు ఐలయ్య, మృతుడు రాజయ్య ఎందుకు హద్దు రాయిని ఎందుకు తొలగించావని అని అడిగినందుకు తిట్టుకుంటూ చేతులతో పిడిగుద్దులు గుద్దుతూ, కాళ్ళతో తన్ని పొలం బురదలో పడేసి తొక్కి హత్య చేసినట్లు నాడని, పిర్యాది నాన్న గారిని లేపి గట్టుపై వేచి చుడగా అప్పటికే చనిపోయినాడు. పాత గెట్టు పంచాయతిని మనసులో పెట్టుకొని ఎప్పటికైనా చంపాలనే ఉద్దేశ్యంతో పథకం ప్రకారం "హద్దురాయి పీకేసి మృతుని చేతులతో విపరితంగా గుద్ది, కాళ్ళతో తన్ని బురదలో తొక్కగా బోర్లపడి ముక్కు ముసుకుపోయి ఊపిరాడిక అక్కడికక్కడే మృతి ప్రత్యక్ష సాక్షులు తెలిపినట్టు మృతుని కూతురు నుంచి ఫిర్యాదు తీసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్, సిఐ ప్రవీణ్ కుమార్ చేస్తున్నట్లు తెలిపారు.

# వరుస దొంగతనాలకు పాల్పడిన నిందితుడికి నాలుగు నెలల జైలు శిక్ష

**01 సూర్య ఇబ్రహీంపట్నం**

ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని అమ్మకపేట, యామాపూర్, తిమ్మాపూర్, మేడిపల్లి గ్రామాల్లోని పలు దేవాలయాల్లో తాళాలు పగలగొట్టి హుండీల్లోని నగదును చోరీ చేసిన నేరాల్లో నిందితుడికి కోర్టు నాలుగు నెలల జైలు శిక్షతో పాటు రూ.400 జరిమానా విధించింది. మెట్పల్లి సాయిరాం కాలనీకి చెందిన బోల్లవేణి మహేష్ ఏ మైఖేల్ (29)ను అక్టోబర్ 27, 2025న మూడు కేసులలో ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ ఆధ్వర్యంలో పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు. ఈ కేసులను విచారించిన జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీ అరుణ్ కుమార్ డిసెంబర్ 29న తీర్పు వెలువరించి, నిందితుడికి నాలుగు నెలల జైలు శిక్షతో పాటు రూ.400 జరిమానా విధించారు. నిందితుడిని పట్టుకున్న ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ను, కోర్టు విచారణకు సాక్షులను హాజరు పరచిన కోర్టు కానిస్టేబుల్ చక్రపాణిని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్, మెట్పల్లి డీఎస్పీ ఏ. రాములు, మెట్పల్లి సీఐ అనిల్ కుమార్ అభినందించారు.



# లైంగిక నేరస్థుడిపై పి.డి. చట్టం ప్రయోగం

**- కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మైనర్ బాలికలపై వరుస లైంగిక నేరాలకు పాల్పడి సమాజంలో భయాందోళనలు సృష్టిస్తున్న సంపంగి ప్రేమ్ కుమార్పై పి.డి. చట్టం (Preventive Detention Act) ప్రయోగించినట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ తెలిపారు. సోమవారం ఉత్తర్వులు జారీ చేసి, నిందితుడిని చర్లపల్లి కేంద్ర కారాగారానికి తరలించారు. విలాసాగర్ గ్రామానికి చెందిన ప్రేమ్ కుమార్ (23) గత కొన్ని సంవత్సరాలుగా హైదరాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాల్లో దొంగతనాలు, భౌతిక దాడులు, మైనర్ బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. గతంలో మైనర్ బాలిక కిడ్నాప్, లైంగిక దాడి కేసులో 10 ఏళ్ల జైలు శిక్ష అనుభవించిన ఇతను, విడుదలైన అనంతరం కూడా నేరప్రవృత్తిని కొనసాగించాడన్నారు. ఇటీవల అలుగునూరు సమీపంలోని SRSP కాలువ వద్ద మైనర్ బాలికపై లైంగిక దాడి చేసి, హత్యాయత్నానికి పాల్పడ్డ కేసులో జూలై 20న అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించినట్లు వెల్లడించారు. పునరావృత నేరాలను అరికట్టే ఉద్దేశంతో పి.డి. చట్టం కింద నిర్బంధం విధించినట్లు తెలిపారు. ఈ కేసులో చురుకుగా పనిచేసిన రూరల్ ఏసిపి జి. విజయకుమార్, తిమ్మాపూర్ సీఐ జి. సదన్ కుమార్తో పాటు పోలీసు సిబ్బందిని కమిషనర్ అభినందించారు.

# ఎంఈఓపై హెచ్ఆర్సీ కేసు నమోదు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ ఎంఈఓ శ్రీనివాస్పై తాము ఫిర్యాదు చేసిన నేపథ్యంలో మానవ హక్కుల కమిషన్ ఆయన పై కేసు నమోదు చేసినట్లు ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటి మెంబర్ కొలుగూరి సూర్య కిరణ్ తెలిపారు.

# జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో ఏసిబి మెరుపు దాడులు...!

**- టౌన్ ప్లానింగ్ విభాగంలో లెక్కతేలని నగదు సీజ్....**

**- 6 గంటల పాటు కొనసాగిన సోదాలు**

**- ఏసిబి డీఎస్పీ విజయ్ కుమార్...**

**సూర్య, జమ్మికుంట**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీలో ఏసిబి అధికారులు సడన్ ఎటాక్ చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఏసిబి డీఎస్పీ విజయ్ కుమార్ నాయకత్వంలో 12 మంది సభ్యుల బృందం మున్సిపల్ కార్యాలయంలో క్షుణ్ణంగా సోదాలు నిర్వహించింది. విచారణ సమయంలో ఎవరిని లోనికి అనుమతించకుండా, తలుపులు మూసివేసి ప్రతి సెక్షన్ను తనిఖీ చేశారు. దాదాపు ఆరు గంటల పాటు ఉద్యోగులను విడివిడిగా విచారించారు. సోదాల అనంతరం డీఎస్పీ విజయ్ కుమార్ కీలక విషయాలను వెల్లడిస్తూ కార్యాలయంలో రికార్డుల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని, కనీసం ఉద్యోగుల అటెండెన్స్ వివరాలు కూడా సరిగా లేవని ఆయన పేర్కొన్నారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను పట్టించుకోకపోవడం, ఇన్–వార్డ్ రికార్డులను గాలికి వదిలేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ?ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ విభాగంలో అనధికారికంగా ఉన్న 41,117 రూపాయల నగదును అధికారులు గుర్తించారు. ఈ సొమ్ముకు సంబంధించి అటు ఉద్యోగులు కానీ, అధికారులు కానీ సరైన వివరణ ఇవ్వలేకపోయారని పేర్కొన్నారు. అలాగే జెసిబి లెవలింగ్ బ్లేడు పేరుతో ప్రతిరోజూ 5 వేల రూపాయల బిల్లును డ్రా చేస్తున్నట్లు, కానీ దానికి సంబంధించిన ఆధారాలు లేవని ఏసిబి బృందం గుర్తించింది. మున్సిపల్ వాహనాల వినియోగం, రిపేరు బిల్లుల్లో భారీగా గోల్ మాల్ జరిగినట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించామని తెలిపారు. మరోవైపు సదానందం అనే ఔట్ సోర్సింగ్ ఉద్యోగి ఫోన్ పే ఖాతాలో అనుమానాస్పద లావాదేవీలు ఉండటంతో ఆ ఫోన్ను సీజ్ చేశారు. ఈ సోదాల్లో మొత్తం ముగ్గురు సిఐలు, 9 మంది సిబ్బంది పాల్గొన్నారు. స్వాధీనం చేసుకున్న రికార్డులను పరిశీలించి, వారం రోజుల్లో ఉన్నతాధికారులకు పూర్తి నివేదిక అందజేస్తామని ఏసిబి డీఎస్పీ స్పష్టం చేశారు.



# గాంధీ భవన్లో 'సిరిసిల్ల' సెగ

## - కేకే మహేందర్ రెడ్డికి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ నాయకుల నిరసన
## - 15 ఏళ్లుగా కేటీఆర్ను ఢీకొన్న నేతకు అన్యాయం చేయొద్దు: కార్యకర్తల ఆవేదన
## - ఫోన్లో హామీ ఇచ్చిన పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్
## - రంగంలోకి దిగి నచ్చజెప్పిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో అసంతృప్తి జ్వాలలు ఎగిసిపడ్డాయి. పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పటి నుండి జెండా మోస్తూ, బలమైన ప్రత్యర్థి కేటీఆర్ను ఎదుర్కొంటున్న నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డికి ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం గాంధీ భవన్ను కార్యకర్తలు ముట్టడించారు. సుమారు 500 మందికి పైగా సిరిసిల్ల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి రాష్ట్ర పార్టీ కార్యాలయం ముందు భారీ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ను ఎదుర్కొంటూ మహేందర్ రెడ్డి గత నాలుగు ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటికీ, పార్టీ కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు. 2009 నుండి నేటి వరకు పార్టీ ప్రతిష్టను కాపాడటంలో ఆయన పాత్ర కీలకమని గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నా, ఇంతటి సీనియర్ నాయకుడికి ఎలాంటి పదవీ దక్కకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.



**- రంగంలోకి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

గాంధీ భవన్ వద్ద సిరిసిల్ల నాయకుల నిరసన సమయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అక్కడికి చేరుకున్నారు. నిరసన తెలుపుతున్న సిరిసిల్ల నాయకులతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. కార్యకర్తల భావోద్వేగాలను గౌరవిస్తామని, మహేందర్ రెడ్డి సేవలను ప్రభుత్వం విస్మరించదని ఆయన నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. వారి డిమాండ్లను తాను స్వయంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

**- సముచిత స్థానం కల్పిస్తాం..**
**- పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**

రాష్ట్ర పార్టీ కార్యాలయం వద్దనిరసన వ్యక్తం చేస్తున్న నాయకులతో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఫోన్ ద్వారా మాట్లాడారు. కేకే మహేందర్ రెడ్డి పార్టీకి చేసిన సేవలు తమకు తెలుసని, ఆయనకు ప్రభుత్వ పరమైన పదవి ఇచ్చే విషయంపై ఇప్పటికే పార్టీలో పరిశీలన జరుగుతోందని తెలిపారు. త్వరలోనే తగిన గుర్తింపు లభిస్తుందని, కార్యకర్తలు సంయమనం పాటించాలని ఆయన కోరారు. పిసిసి చీఫ్, ప్రభుత్వ విప్ హామీలతో కార్యకర్తలు తమ నిరసనను విరమించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుమల స్వరూప తిరుపతి రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాము ని వనిత, సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ నాయకులు కోడం అమర్, అన్నదాస్ భాను, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎండి కాజా, దుబాల వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జలగం టోనీ, బాల్రెడ్డి, లక్ష్మారెడ్డి, ఎల్లారెడ్డిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ సాబేర బేగంలతో పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆశా వర్కర్ల ముందస్తు అరెస్ట్

**సూర్య గంభీరావుపేట**



ఆశ వర్కర్లకు రావాల్సిన లేప్రసి ఇతర సర్వేల పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలని, హైదరాబాద్ అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్నారనే ముందస్తు సమాచారంతో మండల ఆశా వర్కర్లను సోమవారం గంభీరావుపేట పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు మాట్లాడుతూ... ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రూ. 18వేల ఫిక్స్ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్ల డిమాండ్లను పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు అసెంబ్లీ ముట్టడికి వెళుతున్న సమయంలో మమ్మల్ని అరెస్టు చేయడం విడ్డురమని, ప్రభుత్వం వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వసుధ, కరుణ, రేణుక, స్వరూప, జ్యోతి, స్వప్న, రాణి తదితరులు ఉన్నారు.

## నట్టల నివారణ మందుల పంపిణీ

**సూర్య తంగళ్ళపల్లి**



తంగళ్ళపల్లి మండలం రామన్న పల్లె గ్రామంలో గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందులను పంపిణీ చేసిన యాదవ సంఘం మండల అధ్యక్షుడు బండి దేవేందర్ యాదవ్. ఈ సందర్భంగా బండి దేవేందర్ యాదవ్ మాట్లాడుతూ పి,పి,ఆర్ ఇంజెక్షన్ కూడా జీవాలకు రైతులు, గొర్రెల కాపరులు వేయిస్తే దొబ్బ రోగం రాకుండా జీవాలు ఆరోగ్యంగా ఉంటాయని అన్నారు. ఈకార్యక్రమంలో రామన్నపల్లె యాదవ సంఘం అధ్యక్షుడు మేడుదుల సాయిరాం యాదవ్, ఉప సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, పశు వైద్య అధికారి డాక్టర్ కే మౌనిక, సిబ్బంది శ్రీనివాస్, రాజశేఖర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన మాజీ సర్పంచ్‌ల అరెస్ట్

**సూర్య. ఇల్లంతకుంట**



గ్రామాలాభివృద్ధి కోసం చేసిన పెండింగ్ బిల్లుల కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సర్పంచ్‌లు హైదరాబాద్‌లో చలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వగా అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన ఇల్లంతకుంట మండలంలోని మాజీ సర్పంచ్‌లు కట్ట వెంకట్ రెడ్డి, కేతిరెడ్డి అనసూయ వెంకటనర్సింహా రెడ్డి, ఉడుతల వెంకన్న, బిల్లవేణి పర్శరాంలను సోమవారం ఇల్లంతకుంట పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## మాజి సర్పంచ్‌ల ముందస్తు అరెస్ట్

**సూర్య గంభీరావుపేట**



పెండింగ్ బిల్లులు ప్రభుత్వం చెల్లించడం లేదని మాజి సర్పంచ్‌లు తలపెట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం సందర్భంగా సోమవారం గంభీరావుపేట మాజీ సర్పంచులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. మాజి సర్పంచ్‌లు కోళ్ల మద్ది ఏనుగు కేశవరావు, నర్మాల ఏడబోయిన రాజు, నాగంపేట దోమకొండ ఎల్లంలను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రాష్ట్ర ప్రభుత్వం మాజీ సర్పంచ్లపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందంటూ మాజి సర్పంచులు ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా రూ. 530 కోట్ల బిల్లులు చెల్లించకపోవడం దుర్మార్గమైన చర్యా అని ఆరోపించారు. గ్రామపంచాయతీలో వీధి దీపాల నిర్వహణ పల్లెపకృతి వనం రైతువేదిక వైకుంఠధామం మన ఊరు మనబడి పల్లె ప్రగతి జిపి భవన నిర్మాణాలు వంటి అభివృద్ధి పనులకు సొంత నిధులు వెచ్చించి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

## సర్వాంగ సుందరంగా ముస్తాబైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం

**సూర్య సిరిసిల్ల టౌన్**



వైకుంఠ ఏకాదశికి శ్రీ శాల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. మునుపెన్నడి లేనివిధంగా ఆలయ ఉత్తర ద్వారం వద్ద ప్రత్యేక అనంత పద్మనాభ స్వామిని ఏర్పాటు చేశారు. సిరిసిల్ల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నేడు ఉదయం నుండి జరిగే ముక్కోటి ఏకాదశికి ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేశారు. ఉత్తర ద్వారం గుండా ప్రజలు దర్శించుకునేందుకు ఆలయం ఉత్తర ద్వారం వద్ద అనంత పద్మనాభ స్వామి మండపాన్ని ఏర్పాటు చేశారు. మునుపెన్న డు లేనివిధంగా ఆలయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భారీకేట్లను ఏర్పాటు చేశారు. ధర్మ దర్శనం, వంద రూపాయల దర్శనాన్ని వేరు వేరుగా క్యూలైన్లను ఏర్పాటు చేశారు. విఐపి అయినా సామాన్య భక్తుల వలె ఆ శ్రీవారిని దర్శించుకునేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ సంవత్సరం మంటపం ఏర్పాటు భక్తులను ఎంత గానో ఆకర్షించనున్నది. ఉదయం నాలుగు గంటల నుండి స్వామివారిని దర్శనానికి ప్రతిష్టిస్తారని ఈవో మారుతి రావు తెలిపారు.

## యువకుడు అదృశ్యంపై కేసు నమోదు

**సూర్య గంభీరావుపేట**



యువకుడు అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పి. అనిల్ కుమార్ సోమవారం తెలిపారు. గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన మిద్దె ఆంజనేయులు (38) అనే యువకుడిని పొలం పనులకు సరిగా రావడంలేదని తండ్రి మందలించడంతో ఈ నేల 27న ఉదయం ఇంటి నుంచి వెళ్లి ఇంటికి రాలేదు. దీంతో అతడి తల్లిదండ్రులు భార్య ఎంత వెతికిన ఆచూకీ లభించలేదు. యువకుడి భార్య ఉమా ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## మామిడిపల్లి రామాలయంలో ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లు

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం మామిడిపల్లి లోని శ్రీరామాలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. ఆలయాన్ని పూలతో సుందరంగా అలంకరించడంతో పాటు దీపాల వెలుగులతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ముక్కోటి ఏకాదశి రోజున ప్రత్యేక పూజలు, అభిషేకాలు, ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. భక్తుల రాకపోకల దృష్ట్యా క్యూలైన్లు, త్రాగునీరు, పారిశుధ్య ఏర్పాట్లు చేయడంతో పాటు ప్రసాద పంపిణీకి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

## పెండ్యాల విక్రమార్కకి చిరు సత్కారం

**సూర్య సిరిసిల్ల టౌన్**

కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పెండ్యాల విక్రమార్క శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనార్థం వేములవాడకు విచ్చేసిన సందర్భంగా వారిని భవన నిర్మాణ కార్మిక సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు, ఆపద్బాంధవ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆకెనపల్లి భాస్కర్ మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ పెండ్యాల విక్రమార్క ఎన్నో అటు పోట్లు ఎదుర్కొని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులుగాను, పీహెచ్‌డి సాధించినందున వారికి శుభాకంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్మేట రమేష్, అడ్వికేట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నవీన్, గంగాధర్, సారన్న, అఖిల్, జహీర్, సుకుమార్, నవీన్, నరేష్‌లు పాల్గొన్నారు.





నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

జగిత్యాల

మంగళవారం 30 డిసెంబర్ 2025



# ఓసిలకు ప్రత్యేక జాతీయ కమిషన్ ఏర్పాటు చేయాలి

**- ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పటిష్ట అమలుకు జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలని ఓసి ఐకాస నాయకులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. జనవరి 11న వరంగల్ లో లక్ష మందితో నిర్వహించ తలపెట్టిన ఓసిల సింహగర్జన సభ ఏర్పాట్లపై సోమవారం జగిత్యాల లోని పద్మనాయక ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన జగిత్యాల జిల్లా స్థాయి ఓసి ఐకాస నాయకుల సన్నాహక సమావేశంలో రెడ్డి, వెలమ, వైశ్య, బ్రాహ్మణ సామాజిక వర్గాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓసి సామాజిక సంక్షేమ సంఘాల జాతీయ అధ్యక్షుడు పోలాడి రామా రావుతో పాటు ఐకాస రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్నం కిషన్ రెడ్డి, చీటి శిరీష రావు, ఐకాస నాయకులు అయిల్నేని సాగర్ రావు, మహంకాళి రాజన్న, సిరిసిల్ల శ్రీనివాస్, పుల్లూరి సత్యనారాయణ, సిరిసిల్ల రాజేందర్ శర్మ, చీటి శ్రీనివాస్ రావులు మాట్లాడారు. జాతీయ అధ్యక్షులు రామారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కిషన్ రెడ్డి ప్రసంగిస్తూ ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ జారీకి షరతులు లేని 5 ఏళ్ల కాలపరిమితి కలిగి ఉండేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు విద్యా, ఉద్యోగ పోటీ పరీక్షల వయోపరిమితి పెంచాలని, ఈడబ్ల్యూఎస్ వారికి కేటాయించిన మిగిలి పోయిన బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ జారీకి వార్షిక ఆదాయ పరిమితి 10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. టెట్ రాత పరీక్ష అర్హతకు 90 మార్కుల నుంచి 70 మార్కులకు తగ్గించాలని , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను వర్తింప చేయాలని కోరారు. తమ డిమాండ్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టికి తీసుకెళ్ళేందు కోసం జనవరి 11న సాయంత్రం 3 గంటలకు హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ గ్రౌండ్ లో లక్ష మందితో నిర్వహించే రాష్ట్ర స్థాయి "ఓసిల సింహగర్జన" భారీ బహిరంగ సభకు ఓసిలంతా రాజకీయాలకతీతంగా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఐకాస జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా సింహగర్జన బహిరంగ సభకు సంబంధించిన వాల్ పోస్టర్, కరపత్రాలను ఐకాస నాయకులు ఆవిష్కరించారు. సమావేశంలో నాయకులు మోతె ఉమాపతి శర్మ, వెంకటేశ్వర్ రావు, దేవరశెట్టి జనార్దన్, బద్దం నారాయణ రెడ్డి, మందల గోపాల్ రెడ్డి, నవీన్ రెడ్డి,నాగిశెట్టి అపర్ణ, అయిల్నేని స్వప్న, పురుషోత్తం రావు, సందీప్ రావు, సిరిసిల్ల వేణు గోపాల్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్రూం లబ్దిదారులకు గడువు పొడిగించాలని రవాణా సదుపాయం కల్పించాలని జిల్లా కలెక్టర్‌కి వినతి

**సూర్య జగిత్యాల అర్బన్**



డబుల్ బెడ్రూం లబ్దిదారులకు గడువు పొడిగించాలని రవాణా సదుపాయం కల్పించాలని జిల్లా కలెక్టర్ కు భరత్ సురక్ష సమితి నాయకులు సోమవారం వినతి పత్రం సమర్పించారు. నాయకులు మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో నిర్మాణం పూర్తి చేసుకున్న డబుల్ బెడ్రూం ఇండ్ల లబ్దిదా రులకు డిసెంబర్ 31 చివరి తేదిగా కాకుండా ఫిబ్రవరి నెలాఖరు వరకు గడువు పొడిగించాలని కోరారు. డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణం పూర్తయినప్పటికీ, ఇంకా కొన్ని మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో అందుబాటు లోకి రాకపోవడంతో పలువురు లబ్దిదారులు గృహ ప్రవేశం చేయలేకపోతున్నారని అన్నారు. ఫిబ్రవరి నెల వరకు గడువు ఇస్తే, కరెంటు మీటర్లు ఏర్పాటు చేయడం మిగతా చిన్నచిన్న పనులు పూర్తిచేసుకోవడం వంటి ఏర్పాట్లు చేసుకునే వీలుంటుందని తెలిపారు. అలాగే, కొంతమంది లబ్దిదారులు డబుల్ బెడ్రూం ఇండ్లలోకి మారినప్పటికీ, రవాణా సదుపాయం లేకపోవడంతో తిరిగి జగిత్యాల పట్టణంలో అద్దెకు నివసించాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. బస్సు సౌకర్యం లేకపోవడంతో రోజుకు రాకపోకలకు అధిక ఖర్చు అవుతుండటంతో పాటు, పిల్లలను పాఠశాలలకు పంపించలేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని డబుల్ బెడ్రూం కాలనీలకు వెంటనే బస్సు సౌకర్యం కల్పించేలా ఆర్టీసీ అధికారులతో మాట్లాడాలని, అలా చేస్తే లబ్దిదారులు అక్కడే నివాసం ఉండే అవకాశం ఉంటుందని దయచేసి వెంటనే కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశినాథం,జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్,జిల్లా సామజిక సరసత అధ్యక్షులు చిట్ల గంగాధర్, వేముల దేవరజం, ఎడమల వెంకట్ రెడ్డి,కేఆర్ కృష్ణ, వేముల శంకర్, బశెట్టి ప్రభాకర్, కేడీసీసీ బ్యాంక్ మాజీ మేనేజర్ కుర్షిడ్ భై తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి

**సూర్య మేడిపల్లి**



రెండు సంవత్సరాల నిరీక్షణ తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు నూతన అక్రిడిటేషన్ కార్డులను జారీ చేసే విషయంలో ప్రభుత్వం జారీ చేసిన 252 జీవో లోబబు ఇష్టంగా ఉందని, పత్రికా రంగంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు తీరని నష్టాన్ని కలిగిస్తుందని సోమవారం రోజు మేడిపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో స్థానిక మండల వర్కింగ్ జర్నలిస్టులు తహసిల్దార్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ సంఘం మండల ప్రెసిడెంట్ ఆదిలాపురం దయాకర్ మాట్లాడుతూ దారి చేసిన 252 జీవో చిన్న పత్రికలలో పనిచేస్తున్న జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్‌లు ఆంజనేయులు, ప్రవీణ్ రావు, కార్యదర్శిలు ప్రేమ్ కుమార్, రహీంలు కోశాధికారి అశోక్, కార్యవర్గ సభ్యులు లక్ష్మీపతి, వజ్రలింగం, రమేష్, రఫీ, అనిల్, చిరంజీవి, గంగ నరసయ్యలు పాల్గొన్నారు.

## పేదలకు వస్త్రాల దానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

తమ తల్లిదండ్రులు పుప్పాల నారాయణ పటేల్, పుప్పాల అనసూయల వర్ధంతుల సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలో వారి కుమారులు హరి అశోక్ కుమార్, పుప్పాల నర్సింగా రావు,పుప్పాల కిషోర్ కుమార్ లు 22 మంది పేదలకు వస్త్రాల, బ్లాంకెట్ల ,స్వెట్టర్ల దానం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్,టీ బీసీ జేఏసీ అధ్యక్షుడు,తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర సెక్రెటరీ జెనెరల్ హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఏటా తమ తల్లి దండ్రుల సంస్మరణార్థం పేదలకు వస్త్ర, బ్లాంకెట్ల,స్వెట్టర్ల దానాలు చేస్తున్నామన్నారు.



## జిల్లా వైద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ జి. సుజాత

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా నూతన వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ సుజాత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. వైద్య సిబ్బంది నూతన డిఎంహెచ్వోగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ సుజాతకు పుష్పగుచ్ఛాన్నీ అందజేసి అభినందనలు తెలియజేశారు. ఇటీవల గుండెపోటుతో హఠాన్మరణం చెందిన డాక్టర్ ఆకుల శ్రీనివాస్‌కి శ్రద్ధాంజలి ఘటిస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత మాట్లాడుతూ వైద్య సిబ్బంది మెరుగైన సేవలు అందించి జిల్లాను ప్రగతి పథంలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్, ఆఫీస్ సూపర్టెండెంట్ నర్సింగరాజ్, ఏ ఏం ఓ సత్యనారాయణ, ఎన్ హెచ్ ఎం, డి పి ఓ రవీందర్, హెచ్ ఈ ఓలు రాం కుమార్, శ్రీధర్, రాజేశం, హెల్త్ ఎడ్యుకేటర్స్ కటకం భూమేశ్వర్, తరాల శంకర్, సూపర్వైజర్లు శ్రీనివాస్, శ్యామ్, కుతుబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## వీధి దీపాల ఏర్పాటు

**సూర్య మల్లాపూర్**



మండలంలోని రేగుంట గ్రామంలో సర్పంచ్ తీట్ల లహరి రాజేష్, పాలక వర్గం ఆద్వర్యంలో సోమవారం వీధి దీపాలను ఏర్పాటు చేసారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ముందస్తుగా వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో విద్యుత్ దీపాల ఏర్పాటు మొదలుకుని అన్ని పురవీధులలో అమర్చనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గణవేని నందిని మల్లేష్, గ్రామపంచాయతి కార్యదర్శి వినిత, రాజరెడ్డి, రాజన్న, నరేష్, బషీర్, నర్సు, లక్ష్మీ, రాజేషం, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

## డిఎంహెచ్ఓ డా. ఆకుల శ్రీనివాస్ ఆకస్మిక మృతి పట్ల సంతాపం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




జగిత్యాల జిల్లా ఐ డి ఓ సి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఇటీవల హఠాన్మరణం చెందిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఆకుల శ్రీనివాస్ మృతిపై తీవ్ర సంతాపం వెలిబుచ్చారు. జిల్లా అధికారులు జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ బి సత్యప్రసాద్, అడిషనల్ కలెక్టర్లు బిఎస్ లత, బి రాజా గౌడ్, ట్రైని డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి, వివిధ శాఖల జిల్లా అధికారులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఆకుల శ్రీనివాస్ మరణం వైద్య ఆరోగ్యశాఖకు తీరని లోటు అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తా

**- గంగారం సర్పంచ్ రేకుల జ్యోతి-రఘు**

**- పాఠశాలను సందర్శించిన గంగారం పంచాయతీ పాలకవర్గం**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వశ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామ సర్పంచ్ రేకుల జ్యోతి-రఘు ఆధ్వర్యంలో పాలకవర్గం సోమవారం కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. పాఠశాలకు కావలసిన అవసరాలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్యను అడిగి తెలుసుకున్నారు. పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాన్ని (ప్రీ ప్రైమరీ సెంటర్) సందర్శించి పిల్లల కోసం ప్రభుత్వం అందజేసిన అద్భుతమైన, ఆకర్షణీయమైన ఆట వస్తువులు, ప్లే మెటీరియల్ ను చూసి వారు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య పాఠశాలకు కావలసిన అవసరాలను సర్పంచి దృష్టికి తీసుకెళ్లారు. అతి త్వరలోనే పాఠశాలకు కావాల్సిన ప్రతి అవసరాన్ని తీరుస్తానని వారు తెలిపారు. అనంతరం గంగారం గ్రామపంచాయతీ సర్పంచి రేకుల జ్యోతి-రఘు, మాజీ సర్పంచ్ ఈద సత్యనారాయణరెడ్డి, ఉప సర్పంచి మేడి అశోక్ గౌడ్, వార్డు సభ్యులను ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య శాలువాలతో ఘనంగా సన్మానించారు. పాఠశాల అభివృద్ధికి, పిల్లల



సర్వతోముఖాభివృద్ధికి పంచాయతీ పాలకవర్గంతో పాటు గ్రామ ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు. చదువుతోనే సామాజిక చైతన్యం సాధ్యమవుతుందని, అందుకోసమే పిల్లల చదువు పట్ల తాను ప్రత్యేక శ్రద్ధ కనబరిస్తున్నానని, పిల్లల్ని ఉన్నతులుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఈర్ల సమ్మయ్య అన్నారు. ఈ సందర్భంగా సర్పంచి జ్యోతి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయులు సురేష్ కుమార్, స్రవంతిలను శాలువాతో ఘనంగా సత్కరించారు. అందరూ కలిసి ఉత్తమ



ఫలితాలు సాధించాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి, పిల్లల సర్వతోముఖాభివృద్ధికి ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య చేస్తున్న సేవలను పలువురు కొనియాడారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య స్పెషల్ వర్కర్ పైడిపల్లి విజయలక్ష్మిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి రేకుల జ్యోతి, మాజీ సర్పంచ్ మీద సత్యనారాయణ రెడ్డి,ఉప సర్పంచ్ మేడి అశోక్ గౌడ్,వార్డు సభ్యులు ఆవుల సునీత తిరుపతి, కూస లతా రాజు, ముస్కు అంజయ్య, బొజ్జ పద్మ వెంకటేష్, ముష్కే స్రవంతి కిరణ్, ముష్కే కుమార్, మిరియాల మల్లేష్, చెంచుల వనిత సతీష్, హెచ్.ఎం.ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, ఎడ్ల స్రవంతి, పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు, పలువురు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ విద్యార్థులకు ఆర్థిక అవగాహన

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



పీఎం శ్రీ పథకం కింద తెలంగాణ మోడల్ స్కూల్, మల్యాలలో ప్రిన్సిపల్ అనుముల పోచయ్య ఆధ్వర్యంలో విద్యార్థుల్లో ఆర్థిక అవగాహన (Financial Literacy) పెంపొందించే లక్ష్యంతో HDFC బ్యాంక్, పెగడపల్లి బ్రాంచ్ మేనేజర్ మహేష్ సహకారంతో ఆర్థిక విజ్ఞాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పొదుపు ప్రాముఖ్యత, బ్యాంకింగ్ సేవలు, ఖాతా నిర్వహణ, డిజిటల్ లావాదేవీలు, భవిష్యత్తు ఆర్థిక ప్రణాళిక వంటి అంశాలపై సవివరంగా అవగాహన కల్పించారు. విద్యార్థులు చిన్న వయసు నుంచే పొదుపు అలవాటు పెంచుకొని ఆర్థికంగా స్వావలంబులుగా మారాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు బ్యాంక్ డిపాజిట్ ఫారాలు పంపిణీ చేశారు. దీని ద్వారా విద్యార్థులు స్వయంగా బ్యాంక్ ఖాతా ప్రారంభ ప్రక్రియను తెలుసుకొని, ఆచరణలోకి తీసుకువెళ్లే అవకాశం కల్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో రామ్మోహనచారి, ఎంఈఓ సిరిమల్లె మహేష్లు హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు ఆర్థిక విజ్ఞానం కూడా ఎంతో అవసరమని,ఇలాంటి కార్యక్రమాలు వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయని అభిప్రాయపడ్డారు.పీఎంశ్రీ ఫైనాన్షియల్ లిటరసీ లక్ష్యాలను సాకారం చేసే దిశగా ఇది ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అనుముల పోచయ్య, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో

# ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ పై వర్క్ షాప్...

**సూర్య - పెద్దపల్లి రూరల్**

మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్ పై వర్క్ షాప్ ను నిర్వహించారు. అసిస్టెంట్ డైరెక్టర్, ఇంచార్జ్ ఎక్స్టెన్షన్ సెంటర్ కరీంనగర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉద్యోగాలపై ఆధారపడకుండా తామే ఒక కంపెనీని నెలకొల్పి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా కావలసిన నైపుణ్యాన్ని పెంపొందించడం కొరకు అవేర్నెస్ కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. అంతేకాకుండా ఉద్యమితా స్ఫూర్తి కలిగించడం, ఆత్మనిర్భరతా భావన పెంపొందించడం, మరియు నూతన వ్యాపార అవకాశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామ్మోహన్ రెడ్డి సీఐటీడీ, ఎక్సటెన్షన్ సెంటర్ కరీంనగర్ మరియు శ్రీ రామ కృష్ణ ,అసిస్టెంట్ మేనేజర్, ఎం ఎస్ ఎం ఇ కరీంనగర్, కళాశాల చైర్మన్ ఎ. నవీన్ కుమార్, కళాశాల డైరెక్టర్ ఎ. నవత, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ తొడుపునూరి శ్రీనివాస్, అకౌంట్స్ ఆఫీసర్ పి. పవన్ కుమార్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కె. వెంకటేశ్వర్లు, రమ్య, అధ్యాపకులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.




## రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు నిట్టూరు విద్యార్థులు ఎంపిక

**సూర్య-పెద్దపల్లి రూరల్**



నవంబర్ 11 న జగిత్యాల జిల్లా కోరుట్ల కథాలపూర్ లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్)ఆధ్వర్యంలో అండర్ 14 ఇయర్స్ బాల బాలికలు ఖో ఖో పోటీలు జరిగాయి ఈ పోటీలలో బాలికల విభాగంలో బాలసాని సిరి, బాలురు విభాగంలో బండి సంజయ్ అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. వికారాబాద్‌లో ఈ నెల 30 నుండి 1తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనడానికి వెళ్లనున్నారు. ఈ సందర్భంగా వీరిని పాఠశాల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నిట్టూరు ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య, పిఈటి పిట్ట భాస్కర్ సిఆర్పి కుంబాల సుధాకర్ ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించారు.

## గ్రామ అభివృద్ధిపై దృష్టి...

**- సర్పంచ్ గుర్రపు అంజయ్య**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



గ్రామ అభివృద్ధి కోసం పాలకవ ర్గంతో కలిసి కృషి చేస్తామని సర్పంచ్ గుర్రపు అంజ య్య అన్నారు. మండలం లోని అందుగులపల్లి గ్రామంలో సోమవారం ఉప సర్పంచ్ తలారి స్వప్న-సాగర్‌తో కలిసి సర్పంచ్ పారిశుద్ధ్య పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైనేజీ లో పూర్తిగా చెత్త చెదారంతో నిండి పోగ శుభ్రం చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గీతా వాణి, వార్డ్ మెంబర్లు తలారి సాగర్, పోలవేణి కుమార్,పుల్లూరి అనిల్, పుల్లూరి మౌనిక- సాగర్, కారోబార్ దుర్శెట్టి రాజేశంలు ఉన్నారు.

## ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు పాలాభిషేకం

**- చిన్నఓదాల గ్రామానికి రూ.1 కోటి నిధులు మంజూరు**

**- ప్రజల ప్రక్షాన కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్**

**సూర్యమంథని రూరల్**




మంథని మండలం చిన్నఓదాల గ్రామానికి తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చిన్నఓదాల బస్టాండ్ నుండి మానేరు వరకు ఉన్న రోడ్డుకు ఒక కోటి రూపాయలు ఇటీవల నిధులు మంజూరు చేయడంతో గ్రామ సర్పంచ్ నాగుల శారద-రాజయ్య ఆధ్వర్యంలో సోమవారం శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ నాగుల శారద- రాజయ్య,సీనియర్ కార్యకర్తలు,గ్రామ ప్రజల తరపున శ్రీధర్ బాబు కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నర్సాపూర్‌లో గ్రామం పంచాయతీ తొలి గ్రామ సభ

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండల పరిధిలో ఉన్న నర్సాపూర్ గ్రామపంచాయతీ పాలకవర్గం తొలి గ్రామ సభను సోమవారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పల్లెర్ల వెంకటేష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు. గ్రామంలో పెండింగ్ సమస్యలు, డ్రైనేజ్ వంటి సమస్యలను,తాగునీరు,పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలను అందిస్తామని.ఉపాధిహామీ పథకం గ్రామాభివృద్ధిలో భాగంగా చేపట్టాల్సిన పనుల ప్రణాళికపై చర్చించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ లలిత,ఉపసర్పంచ్ గోసిక రవి,వార్డు సభ్యులు కాంపెల్లి లక్ష్మి,పల్లెర్ల పద్మ,మ్యాధరవేణి శ్రీనివాస్,తంగెళ్ళ సతీష్,తుడినీరోష, రాసూరి తిరుపతి, కాంపెల్లి సుస్మిత ఆశ వర్కర్లు ,అంగన్వాడీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్,మహిళా సంఘాల గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన వాలీబాల్ సంబరం

### - గంజాయి రహిత సమాజమే లక్ష్యం - సిపి గౌస్ ఆలాం

**సూర్య, శంకరపట్నం**

గంజాయి రహిత సమాజమే లక్ష్యం అని సిపి గౌస్ ఆలాం పేర్కొన్నారు. శంకరపట్నం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాల వేదికగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ సోమవారం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది. ఈ క్రీడా పోటీల్లో మండలంలోని వివిధ గ్రామాల నుండి 16 జట్లు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నాయి. మైదానంలో హోరాహోరీగా సాగిన ఈ పోరులో జట్లు తమ ప్రతిభను చాటాయి. ప్రథమ బహుమతి కేశవపట్నం జట్టు, ద్వితీయ బహుమతి మొలంగూర్ జట్టు,తృతీయ బహుమతి తాడికల్ జట్టు గా నిలిచాయి. ఈ ముగింపు కార్యక్రమానికి కరీంనగర్ పోలీస్ కమిషనర్



(సీపీ) గౌస్ ఆలాం ముఖ్య అతిథిగా విచ్చేశారు. విజేతలకు బహుమతులు అందజేసిన ఆయన, క్రీడాకారులతో కలిసి కాసేపు వాలీబాల్ ఆడి వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సిపి గౌస్ ఆలాం మాట్లాడుతూ జిల్లాను గంజాయి, మాదకద్రవ్యాల రహితంగా మార్చడమే పోలీసు శాఖ లక్ష్యం అని, దీని కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలి అన్నారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలపై పోలీస్ శాఖ ఉక్కుపాదం మోపుతోందని, యువత మత్తుకు బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. గంజాయి వినియోగం లేదా అమ్మకాలపై సమాచారం ఉంటే 1908 టోల్ ఫ్రీ నంబర్కు లేదా డయల్ 100కు ఫిర్యాదు చేయాలని హుజురాబాద్ ఏసిపి మాధవి సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రెయినీ ఐపీఎస్ సోహమ్, హుజురాబాద్ రూరల్ సిఐ పులి వెంకట్ గౌడ్, కేశవపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆడబిడ్డ పెళ్లికి మేనమామ కట్నంగా 5016లు అందిస్తా...

### - ఆడపిల్ల పుడితే 5016 సాయం అందిస్తా - గ్రామంలో బెల్ట్ షాపుల నిర్మూలనకు కృషి చేస్తా
### - ఇందిరా నగర్ గ్రామ సర్పంచ్ అవుదుర్తి రాం కిషన్ - పదవీ బాధ్యతల స్వీకరణ సందర్భంగా నిర్ణయం

**సూర్య, తిమ్మాపూర్**

ఇందిరా నగర్ గ్రామంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తానని గ్రామ సర్పంచ్ అవుదుర్తి రామ్ కిషన్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా మొదట గ్రామంలో ఆడబిడ్డ పెళ్లికి 5016 అందిస్తానని ప్రకటించారు.సోమవారం తిమ్మాపూర్ మండలం ఇందిరానగర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్గా రామ్ కిషన్ పాలకవర్గ సభ్యులు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మీడియాతో రామ్ కిషన్ మాట్లాడుతూ గ్రామంలో యువత పెడదారి పట్టకుండా బెల్టు షాపులను నిర్మూలి



5000 ఆర్థిక సాయం అందిస్తానని తెలిపారు. దీంతో పాటు గ్రామంలో ఆడపిల్ల జన్మిస్తే ఆ కుటుంబానికి 5016లు

స్తానని పేర్కొన్నారు. గ్రామంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు ఉన్నాయని, ఈ అంశంలో కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా గ్రామంలో ప్రమాదవశాత్తు ఎవరైనా మృతి చెందుతూ

అందజేస్తానని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అన్నింటిని గ్రామస్తుల సహకారంతో నెరవేరుస్తానని రామ్ కిషన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాంకిషన్, ఉప సర్పంచ్ అలువాల ఫనీత్, పాలకవర్గ సభ్యులను పలువురు నాయకులు గ్రామస్తులు ఘనంగా శాలువాలతో కప్పి సన్మానించారు.



## వీణవంక మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా

# గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఏకగ్రీవ ఎన్నిక

**సూర్య, వీణవంక**

వీణవంక మండల సర్పంచుల ఫోరం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని 16 మంది సర్పంచులు సమావేశమై లక్ష్మక్కపల్లి గ్రామ సర్పంచ్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ను మండల సర్పంచుల ఫోరం అధ్యక్షు నిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే హిమ్మత్ నగర్ గ్రామ సర్పంచ్ జడల శ్రీకాంత్ను ప్రధాన కార్యదర్శిగా నియమించారు.



**- సమస్యల పరిష్కారమే లక్ష్యం - గెల్లు శ్రీనివాస్**

ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ...తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన సర్పంచులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని సర్పంచుల సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల సాధనకు నిరంతరం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.తన ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కుటుంబ సభ్యులకు, వివిధ పార్టీల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు, ఎండి సాహెబ్ హుస్సేన్, డైరెక్టర్ సునీల్, ఐలయ్య యాదవ్, ఎల్లారెడ్డి, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు వీరయ్య, సర్పంచులు చంద్రమౌళి, అందే శ్రీమతి కుమార్, మాతాజీ, బిజెపి నాయకులు చొప్పరి సారయ్య, ఎల్లారెడ్డి, కిరణ్ శ్రీనివాస్, జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సారంగాపూర్లో సర్పంచ్ ఫోరమ్ కమిటీ ఏర్పాటు

**సూర్య, సారంగాపూర్**

సారంగాపూర్ మండలం సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా కోనాపూర్ గ్రామ సర్పంచ్ ఆకుల రమేష్ ఏకగ్రీవంగా



ఎన్నికయ్యారు. సోమవారం సారంగపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో కార్యవర్గాన్ని గౌరవ అధ్యక్షులు బాస మహేష్ ప్రకటించారు. ఉపాధ్యక్షుడిగా చెకుట అరుణ, జనరల్ సెక్రటరీగా భూక్య భారతి, జాయింట్ సెక్రటరీగా కొత్తూరి పుష్పనాథ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గడ్డం గంగారాం, కన్వీనర్గా చెట్లపల్లి రమ, వర్కింగ్ ప్రెసిడెంట్గా దామెర రుషేంద్ర, కో-కన్వీనర్గా మల్యాల జ్యోతిని ఎన్నుకున్నారు.

## కలెక్టర్‌ను కలిసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జి.సుజాత

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా నియమితులైన డా. జి సుజాత జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విధులు సమర్థవంతంగా నిర్వర్తించి వైద్య ఆరోగ్యశాఖకు గుర్తింపు తేవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.



## అక్రమ ఇసుక రవాణా చేస్తూ పట్టుబడిన నలుగురు వ్యక్తుల బైండోవర్

**సూర్య, కరీంనగర్**

ఇటీవల అక్రమ ఇసుక రవాణా చేస్తూ పట్టుబడిన సుదగోని భరద్వాజ్, పోగుల సాయిచంద్, గాలిపెల్లి రాకేష్, కుమ్మరి రాకేష్ అను వారిపై కేసులు నమోదు చేసి మరొకసారి ఎలాంటి చట్టవ్యతిరేకమైన పనులు చేయకుండా ఉండాలని కరీంనగర్ రూరల్ ఏంఆర్ఓ



ముందు ప్రవేశపెట్టి లక్ష రూపాయల పూచీకతుపై బైండోవర్ చేయడమైనది. ఇకపై ఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేస్తూ పట్టుబడినట్లయితే వారిపై పిడి యాక్ట్ కూడా నమోదు చేస్తామని అని కరీంనగర్ రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

## ప్రతిభ చూపిన విద్యార్థులకు ఇంచార్జి కలెక్టర్ అభినందన

**సూర్య, సిరిసిల్ల టౌన్**



జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన విద్యార్థులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందించారు.రాజస్థాన్‌లో ఇటీవల జరిగిన 49వ జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించిన వివిధ జిల్లాల నుండి ఎస్ఏటీజీ రాజన్న సిరిసిల్ల వాలీబాల్ అకాడమీ నుంచి ఐదుగురు పోటీల్లో పాల్గొని ప్రతిభ కనపరిచారు.జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందించారు.ఈ కార్యక్రమంలో కోచ్ సంపత్ గౌడ్,అసిస్టెంట్ కోచ్ జగన్ మోహన్, జిల్లా యువజన అధికారి రాందాస్ పాల్గొన్నారు.

## విద్యానగర్‌లో విద్యార్థులకు షటిల్ పోటీలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని విద్యానగర్‌లో షటిల్ పోటీలు "షటిల్ నింజాస్ క్లబ్" ఆధ్వర్యంలో విద్యార్థులకు రెండు రోజుల పాటు



నిర్వహించారు. షటిల్ పోటీలు రెండు విభాగాల్లో జరగగా సింగిల్స్ విభాగంలో మొత్తం 15 రౌండ్ల పాటు సాగిన పోరులో క్యాస వాగ్మి వర్ధన్ విజేతగా నిలిచాడు. భరద్వాజ్ రెండో స్థానాన్ని దక్కించుకున్నాడు.డబుల్స్ పోటీల్లో 7 రౌండ్ల పాటు సాగిన పోటీల్లో క్యాస వాగ్మి వర్ధన్ - వంశీ విజేతలు కాగా,ఆశిష్ - రాహుల్ జోడి ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు విజేతలను అభినందించి పతకాలు అందించారు. ఈ కార్యక్రమంలో షటిల్ పోటీల దాత మీస వెంకటేష్, సంతోష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క రూపాయికే నల్ల కనెక్షన్

**- గ్రామంలో ఆడపిల్ల పుడితే రూ. 2016 డిపాజిట్**
**- విన్నుతనంగా కురిక్యాల గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానం**

**సూర్య, గంగాధర**



గంగాధర మండలం కురిక్యాల గ్రామపంచాయతీ పాలకవర్గం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కడారి రేణుక అధ్యక్షతన పాలకవర్గం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకవర్గం పలు తీర్మాళాలను ఆమోదించారు. గ్రామంలో కొత్తగా నల్ల కనెక్షన్ తీసుకునేవారు కేవలం ఒక్క రూపాయి చెల్లిస్తే కనెక్షన్ ఇస్తామని, గ్రామంలో ఆడపిల్ల పుడితే రూ. 2016 ఫిక్స్డ్ డిపాజిట్ చేస్తామని పాలకవర్గం తీర్మానం చేసింది. వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని గ్రామస్తులు అభినందించారు.

# ముక్కోటి ఏకాదశికి ముస్తాబైన సుందరగిరి వెంకన్న

**- ఉత్తర ద్వారం గుండా భక్తులకు దర్శనమివ్వనున్న స్వామి**
**- భక్తులకు క్యూ లైన్లు బారికేడ్లు**
**- స్వామి వారిని దర్శించుకోనున్న రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**సూర్య చిగురుమామిడి**

మండలంలోని సుందరగిరి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం ముక్కోటి ఏకాదశి పర్వదినానికి అంగరంగ వైభవంగా ముస్తాబైంది. మంగళవారం ఉదయం 4 గంటల నుంచి స్వామి వారు ఉత్తర ద్వారం గుండా భక్తులకు దర్శనమివ్వనున్నారు. వైకుంఠ ఏకాదశి గాను పిలుచుకునే ఈ రోజున స్వామి వారిని దర్శించుకుంటే సర్వ పాపాలు తొలగిపోతాయన్నది భక్తుల విశ్వాసం...జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి భక్తులు వేలాదిగా దర్శించుకునేందుకు ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగు నీటితో పాటు క్యూ లైన్లు, బారికేడ్లు సిద్ధం చేయడం జరిగిందని ఆలయ నిర్వహణాధికారి కొండపర్తి రాజ్ కుమార్, ధర్మకర్తల మండలి చైర్మన్ చొల్లేటి శంకరయ్యలు తెలిపారు. స్వామి వారిని దర్శించుకునే భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించనున్నట్లు వారు పేర్కొన్నారు.





**- భక్తులకు కొంగు బంగారం**

మహిమాన్వితమైన సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకున్న భక్తులు తాము కోరిన కోర్కెలు తీరుతాయన్నది భక్తుల విశ్వాసం.. భక్తుల కొంగు బంగారంగా విలసిల్లుతున్న స్వామి వారిని సుదూర ప్రాంతాల నుంచి దర్శించుకున్న భక్తులు కోర్కెలు తీరడంతో మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీగా వస్తుంది.

**- కోరమీసాల స్వామి ఈ ఆలయ ప్రత్యేకత**

రాష్ట్రంలోనే కోరమీసాల వెంకటేశ్వర స్వామిగా సుందరగిరి గ్రామంలో 400 ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ వెంకటే శ్వర స్వామి ఆలయ ప్రత్యేకతగా భక్తులు పేర్కొం టున్నారు.

**- ప్రముఖుల దర్శనం, కట్టిన ముడుపులు**

మాజీ ప్రధాని మౌన ముని స్వర్గీయ పీవీ నరసింహా రావు నుంచి మొదలుకొని పెద్దపల్లి ఎంపీ వెంకట స్వామి, ప్రస్తుత ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, అప్పటి కరీంనగర్ ఎంపీ ప్రస్తుత హుస్నాబాద్ ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు బొమ్మ వెంకన్న, ఒడితల సతీష్ కుమార్లు స్వామి వారికి ముడుపులు కట్టిన వారిలో ఉన్నారు.

## యస్.జి.ఎఫ్. ఖోఖో రాష్ట్ర స్థాయి చాంపియన్ షిప్ పోటీలకు పారమిత హెరిటేజ్ పాఠశాల విద్యార్థి ఎంపిక

**సూర్య కరీంనగర్**



డిసెంబర్ 30 నుంచి జనవరి 1 వరకు మూడు రోజులపాటు వికారాబాద్ జిల్లా తాండూర్‌లో తెలంగాణ రాష్ట్ర పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో జరుగనున్న 69 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్-14 బాల బాలికల ఖోఖో చాంపియన్ షిప్ పోటీలలో స్థానిక పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో 7వ తరగతి చదువుచున్న ఒజ్జల శివ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాద్యాయులు గోపిక్రిష్ణ తెలిపారు.అదేవిదంగా ఇటీవల నవంబర్ లో జగిత్యాల జిల్లా కథలాపూర్ లో జరిగిన ఉమ్మడి జిల్లాస్థాయి ఖోఖో అండర్-14 బాలుర ఎంపిక పోటీలలో శివ అత్యంత ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనాడు. ఈ సందర్భంగా విద్యార్థి శివను పారమిత పాఠశాలల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు, డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోద్ రావు, రాకేష్ వి.యు.యం.ప్రసాద్, కె. హన్మంతరావు లు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాద్యాయుడు గోపిక్రిష్ణ, సమన్వయకర్త నాగరాజు, రాము, వ్యాయామ ఉపాద్యాయులు, యం రాజబాబు, పి.సంతోష్‌లు పాల్గొన్నారు.

## ఇంటర్ లింకింగ్ వ్యవస్థతో విద్యుత్ అంతరాయాలకు చెక్

**- కరీంనగర్ సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ ఎం. రమేశ్బాబు**

**సూర్య కరీంనగర్ టౌన్**



వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా ఇంటర్ లింకింగ్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నట్లు కరీంనగర్ సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ ఎం.రమేశ్బాబు తెలిపారు.ప్రకృతి వైపరీత్యాలు లేదా మరమ్మతుల సమయంలో ఒక సబ్ స్టేషన్ లేదా లైనులో సమస్య ఏర్పడితే, మరో 33/11 కేవీ సబ్ స్టేషన్ లేదా 33 కేవీ లైన్ ద్వారా విద్యుత్ సరఫరా కొనసాగేలా ఈ వ్యవస్థ ఉపయోగపడుతుందని వివరించారు. దీని వల్ల విద్యుత్ అంతరాయ సమయం గణనీయంగా తగ్గిందన్నారు.కరీంనగర్ సర్కిల్ పరిధిలో ఇప్పటికే 96 సబ్ స్టేషన్లు, 94 లైన్లలో ఇంటర్ లింకింగ్ పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులు కూడా త్వరలో పూర్తి చేస్తామని ఎస్.ఈ. స్పష్టం చేశారు.

## ముక్కోటి ఏకాదశి వేడుకలకు ఆలయాల ముస్తాబు

**సూర్య కోనరావుపేట**

ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా వేములవాడ అనుబంధ దేవాలయమైన కోనరావుపేట మండలం మామిడిపల్లి శ్రీ సీతారాముల ఆలయాన్ని అర్చకులు, ఆలయ అధికారులు ముస్తాబ్ చేశారు. స్వామి వారి దర్శనానికి వైకుంఠ ద్వార దర్శన మండపాలను సిద్ధం చేశారు. ఆలయ ఆవరణలో స్వామివారి దర్శనం కోసం వైకుంఠ మండపాన్ని ప్రత్యేకంగా అలంకరించి ముస్తాబు చేశారు. ముక్కోటి ఏకాదశి రోజున భక్తులు ఉత్తర ద్వారా దర్శనం చేసుకునేలా ఏర్పాటు చేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి వల్ల పేద ప్రజలకు లబ్ధి చేకూరుతుంది

**- హెల్ప్ డెస్క్ ద్వారా ఎంతో మందికి సహాయం అందిస్తున్నాం**
**- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**సూర్య కరీంనగర్**



ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరంగా మారిందని అనారోగ్యంతో బాధ పడుతూ ఆసుపత్రులలో చికిత్స పొందిన వారిని ఆదుకుంటున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక సుడా చైర్మన్ క్యాంపు కార్యాలయంలో సోమవారం చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ప్రజల సమస్యలకు పరిష్కార వేదిక అయ్యిందని గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎంతో మందిని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకున్నామని ఇప్పటికి దాదాపు ఐదు వందలకు పైగా కుటుంబాలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరిందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఇదేవిధంగా రాబోయే రోజుల్లో కూడా సుడా చైర్మన్ క్యాంపు కార్యాలయంలో లేదా సుడా కార్యాలయంలో బాధితులు సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నరేందర్ రెడ్డి సూచించారు.చెక్కులు పొందిన వారు పాకాల జ్యోతి,వరాల స్వామి,మహమ్మద్ యాకుబ్, జేరిపోతుల నర్సింగం, లింగంపల్లి పుణ్యవతి,మహమ్మద్ షెఫీ,చర్ల రజిత,దారం స్రవంతి,షైరిన్, ఐలయ్య,సుధాకర్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో గుండాటి శ్రీనివాస్ రెడ్డి,శబానా మహమ్మద్,సయ్యద్ ఖలీల్,మాసూమ్ ఖాన్, ముల్కలా యోనా, జాఫర్, నదీమ్ తదితరులు పాల్గొన్నారు.

## 42% బీసీ రిజర్వేషన్లపై శీతాకాల అసెంబ్లీ సమావేశంలో చర్చించాలి

**- బీసీ సంక్షేమ సంఘం**

**సూర్య కరీంనగర్**



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా చట్టబద్ధత కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి నాగుల కనకయ్య గౌడ్, దొగ్గలి శ్రీధర్ డిమాండ్ చేశారు. సోమవారం కరీంనగర్ జ్యోతి నగర్లోని బీసీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ, 42 శాతం రిజర్వేషన్లపై శీతాకాల అసెంబ్లీ సమావేశంలో చర్చించి, గవర్నర్ ఆమోదంతో పురపోరు, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలని కోరారు. బీసీల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు.ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## చెకుముకి రాష్ట్రస్థాయి పోటీలో అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌కు ప్రథమ స్థానం

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ జిల్లా కేంద్రంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి చెకుముకి పోటీల్లో కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానం సాధించి ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభకు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.విజేతలైన కే.ఓం కార్తికేయ (10వ తరగతి), ఎస్.రీషాల్ (9వ తరగతి), ఓ.శివ స్మరణ్ రెడ్డి (8వ తరగతి)లను ఆయన అభినందించి, విద్యార్థులకు శాస్త్ర విజ్ఞానంపై అవగాహన పెంపొందిస్తే వారు గొప్ప విజయాలు సాధిస్తారని తెలిపారు. జాతీయ స్థాయిలోనూ ప్రతిభ చూపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వైజ్ఞానిక శాస్త్ర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర కాలనీలో స్మశాన వాటిక నిర్మించాలి

**- కలెక్టర్ కు వినతిపత్రం**

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ నగర పాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూరు పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో స్మశాన వాటిక నిర్మించాలని కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు చిందం నరసయ్య, బొంతల కళ్యాణ్ చంద్రలు కోరారు. ఈ మేరకు వారు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి, మున్సిపల్ కమిషనర్, ఎస్సారెస్పీ ఎస్ఈ, ఈఈ, మానకొండూరు ఎమ్మెల్యేకు వినతి పత్రాలు సమర్పించారు. దాదాపు 30 ఏళ్లుగా ఉన్న కాలనీలో స్మశాన వాటిక లేకపోవడంతో అంతిమ సంస్కారాల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ప్రస్తుతం ఎల్ఎండీ కాకతీయ కాలువ ఒడ్డున దహన సంస్కారాలు నిర్వహిస్తున్నప్పటికీ, అక్కడ సరైన వసతులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్మశాన వాటిక నిర్మాణానికి స్థలం కేటాయించి అభివృద్ధి చేయాలని, అలాగే కాకతీయ కాలువ కట్ట రహదారిని అభివృద్ధి చేసి పరిసరాల్లో చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

## టి.పి.సి.సి. లీగల్ సెల్ కన్వీనర్‌గా కూడలి శ్రీధర్ నియామకం

**సూర్య కరీంనగర్**



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (TPCC) లీగల్ సెల్ (ఆర్టీఐ & హ్యూమన్ రైట్స్) రాష్ట్ర కన్వీనర్‌గా కరీంనగర్‌కు చెందిన ప్రముఖ న్యాయవాది కూడలి శ్రీధర్ నియమితులయ్యారు. ఈ మేరకు టి.పి.సి.సి. లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఒక ప్రకటనలో వెల్లడించారు. గురువారం హైదరాబాద్‌లో శ్రీధర్‌కు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కూడలి శ్రీధర్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టి.పి.సి.సి. అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్, లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్, మాజీ హౌజ్ ఫెడ్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి మరియు కాంగ్రెస్ శ్రేణులకు న్యాయపరమైన సలహాలు, సహకారం అందించడంలో నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. శ్రీధర్ నియామకం పట్ల కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు, న్యాయవాద మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం శాలపల్లి - ఇందిరానగర్ గ్రామంలో సోమవారం రోడ్డు దాటుతున్న వ్యక్తిని లారీ ఢీకొట్టిన సంఘటనలో ఒకరు మృతి చెందారు. గ్రామస్తుల కథనం ప్రకారం...గ్రామానికి చెందిన సోనరేని కనకయ్య (74) లారీ ఢీ కొట్టింది. తీవ్రంగా గాయపడిన కనకయ్యను జమ్మికుంట ప్రైవేట్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎంకు తరలించారు. ఎంజీఎంకు వెళ్తుండగా మార్గమధ్యంలోనే అక్కడ మృతి చెందాడు. మృతునికి భార్య, ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు కలరు. హుజురాబాద్ టౌన్ సిఐ కరుణాకర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడంలో సూర్య టాప్.

## - డీఎస్పీ అడ్లూరి రాములు.. - సూర్య క్యాలెండర్ బాగుందని ప్రశంస..

## - మంచి కథనాలతో ప్రజలను చైతన్యవంతులను చేయాలి.. - సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య మెట్‌పల్లి:-**

ప్రజా సమస్యల పరిష్కారంలో సూర్య దినపత్రిక ముందుంటుందని.మంచి కథనాలను అందించి ప్రజలను చైతన్యవంతులను చేయాలని మెట్‌పల్లి డీఎస్పీ అడ్లూరి రాములు అన్నారు. సోమవారం సూర్య దినపత్రిక ముద్రించిన ప్రత్యేక క్యాలెండర్ ను డీఎస్పీ ఆవిష్కరించి మాట్లాడారు. పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలవాలని ప్రజల సమస్యలను వెలికితీసి పరిష్కారం జరిగేలా వార్తలు ఉండాలని అన్నారు. సూర్య దినపత్రిక క్యాలెండర్ బాగుందని ప్రశంసించి సూర్య దినపత్రిక మేనేజ్ మెంట్ గురించి అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు డీఎస్పీ రాములు ను సూర్య దినపత్రిక



రిపోర్టర్ లు ప్రెస్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూర్య దినపత్రిక మెట్‌పల్లి ఆర్సీ రిపోర్టర్ ఆగ సురేష్, రూరల్ రిపోర్టర్ గన్నారపు దుర్గా ప్రసాద్, మల్లాపూర్ మండల రిపోర్టర్ గుగ్గిళ్ళ రాజశేఖర్, మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ప్రధాన కార్యదర్శి మహ్మద్ అజీమ్, గౌరవ అధ్యక్షుడు దాసం కిషన్ లు పాల్గొన్నారు.






# పంటల సాగుకు సరిపడా యూరియా నిలువలు

## - జిల్లాలో ఎరువుల కొరత లేదు - రైతులు ఆందోళన చెందవద్దు

## - ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

జిల్లాలో ఆయా పంటల సాగుకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో వెల్లడించారు. యూరియా విషయమై రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. ఎరువులను రైతుల పంటల సాగు విస్తీర్ణానికి అనుగుణంగా సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవ సాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎరువులు పక్కదారి పట్టకుండా.. ఇతర అవసరాలకు వాడకుండా చూడాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని సొసైటీలు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా అందుబాటులో ఉందని సూచించారు. కనీస సదుపాయాలు కల్పించాలని తెలిపారు.జిల్లాలో యాసంగి సాగు కోసం మొత్తం 21 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం కాగా, ఇప్పటి దాకా 10 వేల 991 మెట్రిక్ టన్నులు పంపిణీ చేశామని వెల్లడించారు. మిగతా కావాల్సిన ఎరువులు కూడా పంపిణీ చేస్తామని తెలిపారు.ప్రైవేట్ డీలర్లు 223,



పీసీసీఎస్ షాపులు 54, డీసీఎంఎస్ 16, ఏఆర్ ఎస్ కే 13 ఎరువుల షాపులు ఉన్నాయని వెల్లడించారు. అన్ని షాప్ లలో రోజూ ఉదయం ఆరు గంటల నుంచి విక్రయాలు మొదలు పెట్టాలని, ఎరువుల విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.

# రైతులకు సరిపడా యూరియా నిల్వలు

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

సాగు చేసే రైతులకు సరిపడా యూరియా స్టాక్ జిల్లాలో అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.యాసంగి సీజన్ లో సాగు విస్తీర్ణం , రైతుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని 38 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటుందని ప్రణాళికలు తయారు తయారు చేసామని, జిల్లాకు ఇప్పటివరకు 15 వేల 162 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ వచ్చిందని కలెక్టర్ తెలిపారు. రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేసేందుకు అన్ని మండలాల్లో సమగ్ర చర్యలు చేపట్టామని, మార్క్ ఫెడ్ ద్వారా యూరియా నిల్వలను ప్యాక్స్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు), ఏ.ఆర్.ఎస్.కే (వ్యవసాయ రైతు సేవా కేంద్రాలు), డి.సీ.ఎం (జిల్లా కోపెరేటివ్మార్కెటిం గ్సొసైటీస్) , ఎఫ్.పి.ఓ (రైతు ఉత్పత్తి దారుల సంస్థలు)లకు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు.ప్రస్తుతం మన పెద్దపల్లి జిల్లాలో 10 వేల 131 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని తెలిపారు. జిల్లాలోని రైతులు యూరియాను



యంత్రాగం కూడా తరచుగా జిల్లాకు యూరియా కేటాయింపుల కోసం వ్యవసాయ శాఖా డైరెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు. యూరియా పంపిణీ సంబంధిత అంశాలలో రైతులు ఎటువంటి ఆందోళన ముందస్తగా ఫర్టిలైజర్ బుకింగ్ అప్ ద్వారా బుక్ చేసుకొని , ప్రశాంతంగా విడతల వారీగా మీకు అవసరమైన యూరియా బస్తాలు పొందవచ్చని తెలిపారు. ప్రతి మండలంలో సొసైటీలు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా నిల్వలను అందుబాటులో ఉంచడమే కాకుండా, సకాలంలో సరఫరా కొనసాగించేందుకు జిల్లా చెందవలసిన అవసరం లేదని, జిల్లా యంత్రాగం, జిల్లా వ్యవసాయశాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తోందని, ఎటువంటి సమస్యలు ఉన్నా, మీ మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ పేర్కొన్నారు.




# ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ప్రజావాణి అర్జీలపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 31 ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్, ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత, జగిత్యాల, కోరుట్ల, మెట్ పెల్లి ఆర్డీఓలు మధు సూదన్, జీవాకర్ రెడ్డి, శ్రీనివాస్, శిక్షణ డిప్యూటీ కలెక్టర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో యూరియా కొరత లేదు

## - కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జిల్లాకు అవసరమైన యూరియా ఎరువులు సరిపడా నిల్వలు ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా లో ఈ రోజు వరకు 4246 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. ఇప్పటివరకు జిల్లా కి 22,368 మెట్రిక్ టన్నుల యూరియా సప్లై చేయడం జరిగిందని తెలిపారు. రైతులకు ఇబ్బంది లేకుండా ప్రతి సేల్ కౌంటర్ వద్ద షామియానా, త్రాగు నీటి సౌకర్యం కల్పించాలని తెలిపారు. ఉదయం 6.00 గంటల నుండి కౌంటర్ వద్ద యూరియా సేల్స్ ప్రారంభించాలని ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలో ఉన్న యూరియా నిల్వలు మొక్క జొన్న సాగుకు సరిపోతాయని, అవసరాన్ని బట్టి మరిన్ని సరఫరాలు కూడా క్రమం తప్పకుండా అందుతున్నాయని రైతులకు భరోసానిచ్చారు. యూరియా పంపిణీపై సంబంధిత అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారని తెలిపారు.కృత్రిమ కొరత సృష్టించడం, అధిక ధరలకు విక్రయించడం వంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు ఎవరైనా యూరియా సరఫరాలో సమస్యలు ఎదుర్కొంటే సమీప వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయకుండా, శాస్త్రీయ పద్ధతిలో వినియోగించాలని రైతులను కలెక్టర్ కోరారు.

# ద్విచక్ర వాహనం అదుపు తప్పి యువకుని మృతి

**సూర్య - కథలాపూర్**



మండలంలోని తక్కళ్ళ పల్లి గ్రామానికి చెందిన కండ్లి లోకేష్ (23) అనే యువకుడి ద్వీ చక్ర వాహనంపై నుండి పడి మృతి చెందినట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.తన ద్విచక్ర వాహనంపై మృతుడు,ఆయన భార్య శ్వేతతో పాటు తక్కళ్లపల్లి నుండి మోహన్ రావు పేట వెళుతుండగా గ్రామ శివారులో మూల మలుపు వద్ద వాహనం అదుపు తప్పి పొలంలో పడగా తల , చాతీ భాగంలో బలమైన గాయాలు కావడంతో కోరుట్ల ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందిన ట్లు ఆయన తెలిపారు. మృతుని భార్యను మెరుగైన చికిత్స కోసం జగిత్యాల ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు ఆయన తెలిపారు.

# Say No to Drugs - Say Yes to Sports

## - కేశవపట్నం పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా వాలీబాల్ టోర్నమెంట్

## - ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ పోలీస్ కమిషనర్ శ్రీ గౌస్ ఆలం ఐపీఎస్

**సూర్య కేశవపట్నం**

యువత వ్యసనాలకు దూరంగా ఉండి, క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలనే ఉద్దేశంతో కేశవ పట్నం పోలీసుల ఆధ్వర్యంలో Say No to Drugs - Say Yes to Sports నినాదంతో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ ఉత్సాహ భరితంగా ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 20 జట్లు పాల్గొని తమ ప్రతిభను చాటాయి. పోటాపోటీగా సాగిన ఈ టోర్న మెంట్‌లో కేశవపట్నం జట్టు విజేతగా (Winner) నిలవగా, మొలంగూరు జట్టు రన్నరప్‌గా (Runner-up) నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో యువత మానసిక ఒత్తిడికి లోనై డ్రగ్స్ వంటి చెడు వ్యసనాల వైపు మళ్లుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందించడమే కాకుండా, క్రమశిక్షణను పెంచుతాయని, ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలే ఉత్తమ మార్గమని ఆయన సూచించారు. యువత డ్రగ్స్ కు దూరంగా ఉంటూ, క్రీడారంగంలో రాణించి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సీపీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అనంతరం విజేతలకు మరియు క్రీడాకారులకు బహుమతులు, మెమెంటోలు అందజేశారు. ఈ క్రీడా వేడుకలో ట్రైనీ ఐపీఎస్ సోహం, హుజురాబాద్ ఏసిపి శ్రీమతి వి. మాధవి, హుజురాబాద్ రూరల్ సిఐ శ్రీ పి. వెంకటి, కేశవపట్నం ఎస్సై కె. శేఖర్, ఇతర పోలీస్ సిబ్బంది, స్థానిక యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## రాష్ట్ర స్థాయికి ఎంపికైన ఉన్నత పాఠశాల.

**ఎలిగేడు**



ఎలిగేడు మండల పరిధిలోని సుల్తానపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని మౌలిక వసతులు, పారిశుద్ధ్యము, విద్యా రంగంలో కనబరుస్తున్న ప్రతిభకు గాను మరో అరుదైన గుర్తింపు లభించింది. స్వచ్ఛ భారత్ వేదికగా విద్యా ప్రమాణాల మెరుగుదలలో ఉపాధ్యాయుల కృషిని అభినందిస్తూ ప్రశంస పత్రాన్ని జిల్లాకలెక్టర్ చేతులమీదుగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు నరేంద్రచారీ గారు అందు కున్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న నాణ్యమైన విద్య, క్రమశిక్షణ, పాఠశాల పరిసరాల పరిశుభ్రతను గుర్తించి 2025-26 గాను ఈ పురస్కారాన్ని అందచేశారు. ఈ సందర్భం గా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు, విద్యార్థుల సమిష్టి కృషి, గ్రామస్తుల సహకారం వల్లే ఈ గుర్తింపు సాధ్యమైందని హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలో 8 పాఠశాలలో సుల్తాన్పూర్ పాఠశాల రాష్ట్ర స్థాయికి ఎంపికైందని తెలిపారు. ఈ సందర్భంగా సుల్తాన్పూర్ గ్రామ సర్పంచ్ కవ్వంపల్లి బాపయ్య, ఉపసర్పంచ్ శ్రీ తానిపర్తి రమేష్ రావు, వార్డు సభ్యులు , మ్జాజీ ఎంపీపీ తానిపర్తి స్రవంతి- మోహన్రావు, మాజీ సర్పంచ్ అర్షణ పల్లి వెంకటేశ్వరరావు, గ్రామ సెక్రెటరీ శివ, గ్రామస్తులు అభినందించారు.

## సమీప జిల్లాల్లోనే టెట్ పరీక్ష కేంద్రాలను కేటాయించాలి

**- టి ఆర్ టి ఎఫ్ డిమాండ్**

**సూర్య జిగిత్యాల ప్రతినిధి**



రాష్ట్రంలో నిర్వహించనున్న టెట్ పరీక్ష ఈ సంవత్సరం పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరగుచున్నారు పరీక్ష కేంద్రాలను 300కి మీ పైచిలుకు సుదూర ప్రాంతంలో కేటాయించడం వల్ల తీవ్ర ఇబ్బంది ఏర్పడు తుందని వాటిని పున సమీక్షించి సమీప జిల్లాల్లోనే టెట్ పరీక్ష కేంద్రాలను కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టి ఆర్ టి ఎఫ్) రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బేతి సాయికృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మెజారిటీ ఉపాధ్యాయులకు ఖమ్మం, హైదరాబాద్ తదితర సుదూర ప్రాంతాల్లో పరీక్ష కేంద్రాలు కేటాయించడం వల్ల వారు వ్యయప్రయాసలకు గురవుతారని అన్నారు. జనవరి 3 నుంచి 20 వరకు జరిగే టెట్ పరీక్షలకు ఈసారి సుమారు 70వేలకు పైగా ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు హాజరవుతున్నారని అన్నారు. ముఖ్యంగా మహిళలకు ఇబ్బంది అవుతుందని, వాహనాల్లో అక్కడికి చేరుకోవడం, ఒకరోజు ముందుగానే వసతి ఏర్పాటు చేసుకోవడం భారంగా అవుతుందని అన్నారు. ఇబ్బందులను పరిగణలోకి తీసుకుని తక్షణమే సమీప జిల్లాల్లోనే లేదా ఉమ్మడి జిల్లాల్లోనే పరీక్ష కేంద్రాలు కేటాయించేలా పాఠశాల విద్యా శాఖ తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా పరీక్షలు రాసే ఉపాధ్యాయులకు ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

## బాధితకుటుంబానికి బీఆర్ఎస్ నేత ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శ

**సూర్య,వేములవాడ**



వేములవాడ పట్టణంలో ఇటీవల మరణించిన కొప్పుల పోచమ్మ కుటుంబాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి సోమవారం పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట ఉడుతల రాము, బోనాల శివ, శ్రీనివాస్ తదితరులు ఏనుగు మనోహర్ రెడ్డిలు పాల్గొన్నారు.



## గత ప్రభుత్వం మాదిరే కాంగ్రెస్ ప్రభుత్వం ఆశా వర్కర్లకు అన్యాయం చేస్తూ,అక్రమంగా అరెస్టులు సిగ్గుచేటు.

**- ఇల్లంతకుంట మండల ఆశావర్కర్ల యూనియన్ అధ్యక్షురాలు,కార్యదర్శి సొల్లు శాంత, తడుకపెల్లి అరుణ లు.**

**సూర్య,ఇల్లంతకుంట**

గత బి ఆర్ ఏస్ ప్రభుత్వం మాదిరిగానే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆశా వర్కర్లకు అన్యాయం చేయడమే కాకుండా, తప్పుడు సమాచారంతో ఇబ్బందులకు గురి చేయడం తో పాటు అక్రమంగా ముందస్తు పోలీసులచే అరెస్టులు చేయించడం ప్రభుత్వానికి సిగ్గు చేటు అని ఇల్లంతకుంట మండల ఆశా వర్కర్ల యూనియన్ అధ్యక్షురాలు సొల్లు శాంత, తడకపెల్లి అరుణలు మండిపడ్డారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం తమ ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా ప్రభుత్వ ఆరోగ్య శాఖలో అనునిత్యం పనిచేస్తున్న ఆశా వర్కర్లను అవస్థలు పెట్టడం కాదని, వారి సమస్యలను పరిష్కరించాలానే ఆశా వర్కర్లకు సంబంధించి సోమవారం రాష్ట్రవ్యాప్తంగా ఎలాంటి చలో హైదరాబాద్ , అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం లేనప్పటికీ సోమవారం నుండి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అవుతున్నందున ఆశాలు చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా ఆపిన ఉద్యమాన్ని అపలేరని తేగేసి చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం , అధికారులు వెంటనే స్పందించి ఆశాలను ఇబ్బందులకు గురి చేయడం మానుకోవాలని ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్ల యూనియన్ సభ్యురాళ్లు సావనపెల్లి లక్ష్మీ, మంజుల, లక్ష్మీ, శ్యామల, పద్మ, మమత, భారతి, సరిత, వివిధ గ్రామాల ఆశావర్కర్లున్నారు.

## ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధుల దుర్వినియోగంపై మాజీ కార్పొరేటర్పై ఫిర్యాదు

**సూర్య కరీంనగర్**



మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం (MGNREGS) నిధులను దుర్వినియోగం చేశారంటూ బీజేపీ మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్పై కాంగ్రెస్ నాయకుడు కొలగాని అనిల్ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సోమవారం కరీంనగర్ కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్కు సమర్పించిన ఫిర్యాదు లేఖను మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్కు అందజేశారు. నగునూరు గ్రామ అభివృద్ధి కోసం ఎంజీఎన్ ఆర్ఈజీఎస్ నిధుల నుంచి రూ. 50 లక్షలు మంజూరై ఉండగా, ఆ నిధులను గ్రామ ప్రజల సౌకర్యార్థం వినియోగించకుండా, అప్పటి 1వ (ప్రస్తుతం 2వ) డివిజన్కు చెందిన బీజేపీ మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ తన స్వంత ఫామ్ హౌజ్, వ్యవసాయ భూములకు సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణాలకు వాడుకున్నారని కొలగాని అనిల్ ఆరోపించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి నిధుల దుర్వినియోగానికి పాల్పడిన మాజీ కార్పొరేటర్తో పాటు ఆయనకు సహకరించిన వ్యక్తులు, రోడ్డు పనులు చేపట్టిన కాంట్రాక్టర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇందుకు సంబంధించి ఎంబీ రికార్డుల ఆధారాలను కూడా ఫిర్యాదుతో పాటు సమర్పించినట్లు తెలిపారు.

## పెండింగ్ బిల్లులు ఇప్పించాలని ఎంపీడీవోకు వినతి...

**సూర్య రామడుగు**



గత బిఆర్ఎస్ ప్రభుత్వహయాంలో గ్రామాలలో 2019లో గెలు పొందిన అప్పటి సర్పంచులు ఐదేళ్ల కాలంలో లక్షలాది రూపాయలు వెచ్చించి రామడుగు మండలంలోని అన్ని గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టామని చేసిన అభివృద్ధి పనులకు వెచ్చించిన లక్షలాది రూపాయలను అధికారులు ఇప్పించాలని మండల ఎంపీడీవో రాజేశ్వరి కీ మండల మాజీ సర్పంచ్ లు వినతిపత్రం సమర్పించారు. తమ పదవి కాలం ముగిసి రెండుసంవత్సరాలు గడుస్తున్న నేటికీ ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బండ అజయ్ రెడ్డి చంటి జీవన్ జుట్టు రాజేశ్వరి లచ్చయ్య ఎస్ పద్మ పలుగ్రామాల మాజీ సర్పంచులు నాయకులు మునీందర్ రెడ్డి పాల్గొన్నారు.

## పదవి బాధ్యతలు స్వీకరించిన సర్పంచ్ ఆసంపల్లి రజిత..

**- అభివృద్ధి బాటలో ముందుకు తీసుకువెళ్తా..**

**- నామాపూర్ సర్పంచ్ ఆసంపల్లి రజిత.**

**సూర్య పెగడపల్లి**



జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నామాపూర్ గ్రామ సర్పంచ్ గా అసంపల్లి రజిత ఈనెల 22న ప్రమాణస్వీకారం చేశారు. కాగా సర్పంచ్అసంపల్లి రజిత సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఈ సందర్భంగా సర్పంచ్ అసంపల్లి రజిత మాట్లాడుతూ వచ్చే ఐదేళ్ల కాలంలో నామా పూర్ గ్రామాన్ని పాలకవర్గ సభ్యులు అన్ని కుల సంఘాల పెద్దలు గ్రామస్తుల సహకారంతో అభివృద్ధి చేసి మండలంలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ కారోబార్ శ్రీనివాస్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రిని కలిసిన జగిత్యాల ప్రెస్ క్లబ్ సభ్యులు

**సూర్య జిగిత్యాల ప్రతినిధి**



నూతనంగా ఎనికైనా టీయూడబ్ల్యూజే (ఐజేయు) అనుబంధ జగిత్యాల ప్రెస్ క్లబ్ సభ్యులు మాజీ మంత్రి జీవన్ రెడ్డిని సోమవారం జగిత్యాలలోని ఇందిరా భవన్లో కలిశారు. ఈ సందర్భ ంగా ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులకు జీవన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఎల్లాల రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కందుకూరి శశిధర్, ఉపాధ్యక్షులు ముసిపట్ల దేవేందర్, బద్దెనపల్లి మల్లేశం, శనిగరపు శ్రీనివాస్, కోశాధికారి బోయిన పల్లి శ్రీధర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కడార్ల రంజిత్ కుమార్, సంయుక్త కార్యదర్శులు బద్దం నారాయణరెడ్డి, గాజుల మహేష్, కార్యవర్గ సభ్యులు నీరటి గంగాధర్, కల్లెడ హరీష్, ఎల్ల క్రాంతి కుమార్, సామా మహేష్, వాసం రఘు, ఎండి సాబేర్, కట్కూరి సంతోష్, దిండిగల శ్రీనివాస్ పాల్గొన్నారు

## మొట్లపల్లి సర్పంచ్ మనోహర్ రావు కు సన్మానం.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం మోట్లపల్లి గ్రామ సర్పంచ్ తులా మనోహర్ రావు ను పెద్దపల్లి సాయి గార్డెన్ నిర్వాహకులు స్వర్గీయ అలుగువెల్లి రఘుపతి రెడ్డి అల్లుళ్ల సదాశివారెడ్డి, సతీష్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి లు శాలువాతో సన్మానించారు. నూతనంగా మొట్లపల్లి గ్రామ సర్పంచి గా తులా మనోహర్ రావు ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

## గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందు

**- సర్పంచ్ కట్ట గోవర్ధన్..**

**సూర్య,బిబోయినపల్లి..**

మండలం మన్వాడ గ్రామంలో గొర్రెలు , మేకలలో నట్టల నివారణ మందు ల పంపిణీ చేసిన సర్పంచ్ కట్ట గోవర్ధన్ గౌడ్. పశువులకు తప్పనిసరిగా నట్టల నివారణ మందు ఇప్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ ఆఫీసర్ మధుమిత రెడ్డి, వార్డు మెంబెర్ మద్దూరి విష్ణు ప్రసాద్పాల్గొన్నారు.



# చొప్పదండిలో సీరియల్ దొంగలు అరెస్ట్

## - నిందితుల వద్ద కాపర్,గంజాయి, బైక్ స్వాధీనం

**సూర్య, చొప్పదండి**

చొప్పదండితో పాటు కరీంనగర్, గంగాధర, రామడుగు తదితర మండలాల్లో వరుస దొంగ తనాలకు పాల్పడుతున్న చొప్పదండి కి చెందిన రామ్ టైంకి శివప్రసాద్( 28),భూపాలపట్నం కు చెందిన గోగులకొండ మహేష్ (23) అనే ఇద్దరు దొంగలను చొప్పదండి లో సోమవారం అరెస్ట్ చేసినట్లు కరీంనగర్ ఏసీపీ విజయ్ కుమార్ తెలిపారు.చొప్పదండి పోలీస్ స్టేషన్ లోఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏసీపీ మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు.చొప్పదండి ఎస్సై ఎన్. నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో గుమ్లాపూర్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా మోటార్ సైకిల్ పై ఇద్దరు వ్యక్తులు రాగా వారిని తనిఖీ చేశారు. వారి వద్ద 1150 గ్రాముల గంజాయి దొరికడంతో వారిని లోతుగా విచారించారు. ఈ విచారణ లో వీరిద్దరితో పాటు జూలపల్లి కి చెందిన నీరుమట్ల అజయ్




తో కలసి మహారాష్ట్ర నుండి గంజాయి తీసుకు వచ్చి చొప్పదండిలో విక్రయిస్తూ వచ్చిన సొమ్ముతో జల్సాలు చేస్తున్నట్లు తెలిసింది. అలాగే వీరు చొప్పదండి,కరీంనగర్ రూరల్, తిమ్మాపూర్, రామడుగు గంగాధర పోలీస్ స్టేషన్లో పరిధిలో ట్రాన్స్ఫార్మర్లు దొంగతనం చేసి వాటి నుండి వచ్చే కాపర్ ను చొప్పదండిలో గల స్క్రాప్ వ్యాపారి అనుమల్ల మల్లేశం కు అమ్మరు. అలాగే కరీంనగర్ 2 టౌన్ పరిధిలో గల శర్మ నగర్ లో బైక్ దొంగతనం చేసి ఆర్నకొండ లో మోదుంపల్లి శేఖర్ కు అమ్మారు.వారి వద్ద నుండి 1150 గ్రాముల గంజాయి, సుమారు 12 కిలోల 58 గ్రాములు కాపర్ వైర్,ఒక బైక్ స్వాధీనం చేసుకున్నారు.నిందితుల్లో ఒకరైన రామ్ టైంకి శివ పై గతంలో వేములవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక బైక్ దొంగతనం, హౌస్ బ్రేకింగ్ కేస్,చొప్పదండి పరిధిలో కాపర్ దొంగతనం కేసు ఉన్నాయి.అలాగే గోగులకొండ మహేష్ పై కాపర్ దొంగతనం కేసు ఉంది. పరారీలో ఉన్న మరో నిందితుడు జూలపల్లి కి చెందిన నేరుమట్ల అజయ్ పై వివిధ పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నట్లు ఏసీపీ వివరించారు. ఈ కేసుల చెదనలో కృషి కేసిన సి.ఐ చొప్పదండి ఎ. ప్రదీప్ కుమార్, చొప్పదండి ఎస్సై నరేష్ రెడ్డి,ఏ.ఎస్. ఐ ఫసియుద్దీన్,పోలీస్ కాన్స్టేబుల్స్ అనిల్ కుమార్, సృజన్, భార్గవ్, అరవింద్ లను ఏ. సి. పి అభినందించారు.

## గొర్రెలకు నత్తల నివారణ మందుల కార్యక్రమం

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలోని పశు వైద్య ఉపకేంద్రంలో గొర్రెలకు నత్తల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ తుమ్మనపల్లి సంధ్య శ్రీనివాస్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ జవహర్ రావు, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గొర్రెల మంద యజమానులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గొర్రెల ఆరోగ్యం మెరుగుపడేందుకు ఇటువంటి నివారణ కార్యక్రమాలు ఎంతో అవసరమని, ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే పశుపోషకులకు నష్టాలు తగవని తెలిపారు. పశు ఆరోగ్య కార్యక్రమాలు గ్రామాభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు.

## నుస్తులాపూర్లో సీసీ రోడ్ పనులకు ప్రారంభించిన సర్పంచ్

**సూర్య తిమ్మాపూర్**



నుస్తులాపూర్ గ్రామంలో ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న మెయిన్ చౌరస్తా రోడ్డుపై సీసీ రోడ్ పనులను గ్రామ సర్పంచ్ తుమ్మనపల్లి సంధ్య శ్రీనివాస్రావు కొబ్బరి కాయ కొట్టి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దమనుషులు పాల్గొని రోడ్డు పనులకు శుభారంభం చేశారు. అనంతరం గుండ్లచెరుపల్లి నుంచి నుస్తులాపూర్కు వెళ్లే రహదారి పనులను సర్పంచ్ పరిశీలించారు. డ్రైనేజీ నీరు సక్రమంగా పారుదల కావడానికి అవసరమైన సూచనలు అధికారులకు ఇస్తూ, రహదారి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా సమన్వయం చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోగూరి అంజలి నర్సింహారెడ్డి, వార్డు సభ్యులు నూనె సురేష్, వంగల శ్రీనివాసరెడ్డి, దాడి మొండయ్య, హరిత అనిల్, అవుల నర్సయ్య, కొండల్రావు, స్వరూప్ కొండయ్య, రాజేంద్ర ప్రసాద్, నాగ్మా నౌషీన్ నిసార్ పాల్గొన్నారు.

## సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బాలరాజు గౌడ్ కు ఆత్మీయ సన్మానం.

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన కొత్తపల్లి సర్పంచ్ నాగపురి బాలరాజు గౌడు కు శివసేన పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి, రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు కొత్తపల్లి గ్రామానికి చెందిన గౌటే గణేష్ సోమవారం శాలువాలతో ఘనంగా ఆత్మీయంగా సన్మానించారు.. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ.. గంభీరావుపేట-లింగన్నపేట గ్రామాల మధ్యలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కొరకు కృషి చేయాలని,నర్మాల, కోళ్ల మద్ది మధ్యలో బ్రిడ్జి, కొత్తపల్లి ఎల్లమ్మ ఆలయం నుండి శిలాజి నగర్ వరకు డబల్ రోడ్డు కోసం సర్పంచులు కృషి చేయాలని కోరారు. పార్టీలకతీతంగా గ్రామాలు అభివృద్ధి దిశగా పంచాయతీ పాలకవర్గం పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం సిరిసిల్ల నియోజకవర్గ ఉపాధ్యక్షుడు పర్శగౌడ్ ఉన్నారు.

## మధ్యాహ్న భోజనం పరిశీలన

**సూర్య మల్లాపూర్**



మండలంలోని కొత్తదామరాజ్ పల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని గ్రామసర్పంచ్ ఎగ్యారపు లింబాద్రి, ఉప సర్పంచ్ బద్దం హరీష్ లు పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేసారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రుచికరమైన ఆహారం అందించాలని అన్నారు. పాఠశాలలోని సమస్యలను ప్రధానోపాధ్యాయులు సుధాకర్ ని అడిగి తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వంశీధర్ రెడ్డి, వార్డ్ సభ్యులు రాంచందర్ రెడ్డి, కాంతయ్య, రాజేందర్, సంతోష్ లు పాల్గొన్నారు.

## గంభీరావుపేట "సొసైటీ" కి ఉత్తమ అవార్డు.

**- మంత్రి నాగేశ్వర్ రావు చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న సొసైటీ సీఈవో రాజిరెడ్డి**

**సూర్య గంభీరావుపేట**




గంభీరావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ( సొసైటీ) కి హైదరాబాదులో జరిగిన అంతర్జాతీయ సహకార వార్షికోత్సవాలలో భాగంగా ఉత్తమ సేవలందించినందుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా,న్యాప్స్కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు తో కలిసి సీఈవో రాజిరెడ్డికి అవార్డును ప్రధానం చేశారు. రైతులకు మెరుగైన సేవలు తదితర అంశాల్లో రాణిస్తూ అందరి మన్ననలు పొందిన సొసైటీగా గుర్తించి అవార్డును అందజేశారు.

## గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా సాగాలి:

**- బత్తుల భారత్, బొల్లం రఘు యెన్నం రమేష్..**

**సూర్య మెట్పల్లి:-**



పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన ప్రజా ప్రతినిధులు యువ నాయకులు మండలంలోని రాజేశ్వరరావు పేట్ సర్పంచ్ కట లక్ష్మీ శ్రీదర్,ఉప సర్పంచ్ ఎపూరి రచన రాజు, మేడిపల్లి 8 వ వార్డు సభ్యులు పింజరి హరీష్ లను బత్తుల భరత్, బొల్లం రఘు, యన్నం రమేష్ లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ పార్కులోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యువ నాయకుడు బత్తుల భారత్ మాట్లాడుతూ.. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని కోరారు. మౌలిక సదుపాయాల కల్పనలో, ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడంలో కీలకంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రేవంత్, పవన్, గోపాల్, సంజీవ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు పార్టీల ఐక్యతతోనే దేశంలో ప్రత్యామ్నాయ శక్తి

**- సీపీఐ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**

**సూర్య కరీంనగర్**



దేశంలో కమ్యూనిస్టు పార్టీలు ఐక్యంగా ఉంటేనే బలమైన శక్తిగా ఎదిగి ప్రత్యామ్నాయంగా నిలబడగలమని సీపీఐ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తూ దేశ సంపదను నిర్వీర్యం చేస్తున్న బీజేపీ విధానాలపై ప్రజా ఉద్యమాలు తప్పనిసరిగా చేపట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.సోమవారం కరీంనగర్ బద్దం ఎల్లారెడ్డి భవన్లో జరిగిన సీపీఐ జిల్లా కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులు, గ్రామ శాఖ కార్యదర్శుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, ప్రజాస్వామ్య హక్కుల హరణ, ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడాన్ని తీవ్రంగా విమర్శించారు. సీపీఐ ఆవిర్భావ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా జనవరి 18న ఖమ్మంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ సహా పలువురు నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కేటీఆర్ ను కలిసిన కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి

**సూర్య తిమ్మాపూర్**



బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్ రావు, బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావును సోమవారం హైదరాబాదులో తిమ్మాపూర్ కు చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి కెసిఆర్ కేటీఆర్ తో పలు అంశాలపై చర్చించారు. పార్టీ బలోపేతానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో మానకొండూరు నియోజకవర్గంలో అత్యధికంగా బీఆర్ ఎస్ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించారని వారి దృష్టికి తీసుకొచ్చారు. ఇప్పటికీ గ్రామాల్లో పార్టీ పటిష్టంగా బలంగా ఉందని బిఆర్ఎస్ పట్ల ప్రజలంతా సంపూర్ణ విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నారని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై రోజురోజుకు తీవ్రమైన వ్యతిరేకత వస్తున్నదని ప్రజలే వారి పాలనను చూసి చిత్కరిస్తు న్నారని కెసిఆర్, కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన గుణపాఠం చెప్పబోతున్నారని వివరించారు. మున్సిపల్ స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధికంగా టిఆర్ఎస్ విజయ దంక ముగించాలని గ్రామ గ్రామానా గులాబీ జెండా రెపరెపలాడాలని కెసిఆర్ కేటీఆర్ దేవేందర్ రెడ్డి కి సూచించారు. ఇందుకోసం పార్టీ నాయకులు కార్యకర్తలు కష్టపడి పని చేయాలని వారు పేర్కొన్నారు.

## రాష్ట్రస్థాయి అండర్14 ఖో ఖో క్రీడలకు పెద్దలింగాపూర్ విద్యార్థిని కొమ్ముల గౌతమి ఎంపిక

**సూర్య. ఇల్లంతకుంట.**



నవంబర్ 11న ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని జగిత్యాల కథలాపూర్ లో ఖో ఖో పోటీలు నిర్వహించారు. దీనిలో రాజన్న సిరిసిల్ల ఖో ఖో టీం (అండర్ 14) ప్రాతినిథ్యం వహించడం జరిగింది. రాజన్న సిరిసిల్ల అండర్ 14 బాలికల ఖో ఖో టీం లో పెద్ద లింగాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల క్రీడాకారిణి కొమ్ముల గౌతమి7వ తరగతి ఖో ఖో క్రీడలో అద్భుతమైన ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి జూనియర్స్ ఖో ఖో పోటీలకు ఎంపిక అయ్యింది.రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలు ఈనెల 29వ తేదీ నుండి జనవరి 1వ తేదీ వరకు రంగారెడ్డి జిల్లాలోని వికారాబాద్ లో జరగనుండగా, ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి కి ఎంపికైన గౌతమి కి అత్యుత్తమ శిక్షణ ఇచ్చి రాష్ట్రస్థాయిలో రాణించేలా కృషిచేసిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు సంద్రకారి రాజు గారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోయిన తిరుపతి ప్రత్యేక అభినందనలు తెలిపారు. పెద్ద లింగాపూర్ పాఠశాలను రాష్ట్రస్థాయిలో కీర్తి ప్రతిష్టలు తెచ్చిన రాజు ను విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## నూతన ట్రాన్స్ ఫార్మర్ ను మంజూరు చేయించిన మల్లన్న పల్లె గ్రామ సర్పంచ్

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం మల్లన్న పల్లి గ్రామంలో ఓవర్ లోడ్ సమస్య ఉందని గ్రామ సర్పంచ్ కలకొండ సరోజన మధుకర్ రెడ్డి చల్లూరు ఏఈ కె. శ్రీనివాస్ కి సమస్యను వివరించారు. వెంటనే 15 కెవిఏ నుండి 25 కెవిఏ లోడ్ పెంచి నూతన ట్రాన్స్ ఫార్మర్ ను సోమవారం ఈ మంజూరు చేయించగా సర్పంచ్ ప్రారంబిం చారు. ఈ సందర్భంగా ఏఈ, సిబ్బంది, సర్పంచ్ కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# అతి వద్దు... జాగ్రత్తలతో సెలబ్రేషన్ చేసుకోండి

**- నూతన సంవత్సరం విషాదం కాకూడదు - వేడుకల పేరుతో ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు**

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల**

ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లా పోలీసు యంత్రాంగం పక్కా కార్యాచరణతో ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. పిల్లలు, పెద్దలు అందరూ కుటుంబ సభ్యులతో కలిసి తమ ఇండ్లలోనే నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.నూతన సంవత్సరం ఆనందంగా ప్రారంభం కావాలి గానీ, నిర్లక్ష్యం అతి చర్యలవల్ల విషాదంగా మారకూడదు" అని ఎస్పీ పేర్కొన్నారు. నూతన సంవత్సర వేడుకల దృష్ట్యా డిసెంబర్ 31వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి జిల్లా పోలీస్ యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉండి, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నిరంతర పెట్రోలింగ్తో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలీసుల అనుమతి లేకుండా ఎక్కడా నూతన సంవత్సర కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసుకునే కార్యక్రమాలు ప్రజ జీవనానికి భంగం కలిగించే విధంగా ఉంటే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టపాసులు, మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదని డీజే లు నిషేధం, వినియోగిస్తే సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తానన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం ఇష్టానుసారంగా వేగంగా నడిపితే కేసులు నమోదు చేయడంతోపాటు జైలు శిక్ష విధించబడుతుందనీ, ఇళ్లు, ప్రైవేట్ ఆస్తులపై, వీధి దీపాల పై రాళ్లు వేయడం, అద్దాలను పగలగొట్టడం, మహిళలను ఇబ్బంది పెట్టిన, అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామనీ హెచ్చరించారు. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, ట్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. న్యూ ఇయర్ వేడుకలలో నిషేధిత డ్రగ్స్, గంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మద్యం దుకాణాలను నిర్దీత



సమయంలో క్లోజ్ చేయాలి, మైనర్లకు మద్యం అమ్మకూడదన్నారు.బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే, మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని, వారి వల్ల ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే వారి సంరక్షకుల పైన కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయిన సరే నిర్వాహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు తీసుకోవాలనీ సూచించారు. పోలీసు శాఖ విధించిన ఆంక్షలను ఎవరైన అతిక్రమించిన, ఉల్లంఘించి నట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని, శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా పోలీస్ శాఖ కు జిల్లా ప్రజల సహకరించాలని కోరారు.2026 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తూ, జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఎస్పీ అశోక్ కుమార్.

## విద్యారంగ అభివృద్దే బీజేపీ లక్ష్యం

**- ధర్మారంలో పదవ తరగతి విద్యార్థులకు - మోడీ గిఫ్ట్గా సైకిళ్ళ పంపిణీ**

**- డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు**

**సూర్య కోనరావుపేట**



విద్యారంగ అభివృద్దే లక్ష్యంగా బిజెపి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని బిజెపి వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చెన్నమనేని వికాస్ రావు అన్నారు. సోమవారం కోనరావుపేట మండల కేంద్రంతో పాటు ధర్మారం, నాగారం, కొలనూరు గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు మోడీ గిఫ్ట్గా కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అందజేసిన 302 సైకిళ్ళు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రధాని మోడీ, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్లు విద్య వైద్య రంగాల అభివృద్ధికి నిత్యం కృషి చేస్తున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు సమయానుకూలంగా పాఠశాలలకు వెళ్లేందుకు సైకిళ్ళు ఉపయోగపడతాయన్నారు. విద్యలో వెనుకబాటు తనాన్ని తొలగించడమే ప్రధాన ఉద్దేశం అని అన్నారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎగ్జామ్ ఫీజు మొత్తం ఎంపీ బండి సంజయ్ కుమార్ చెల్లించారని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువు కొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాటించాల్సిన మంచి అలవాట్లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు,సర్పంచ్ మీర్యాల్కర్ బాలాజీ,సర్పంచ్లు జలగం అరవింద్ రావు, అప్పాల నాగభూషణం, మస్కూరి కాశీరాం,జయరాం,జిల్లా ఉపాధ్యక్షుడు బండ మల్లేశం,జిల్లా కార్యదర్శి సురేందర్ రావు,జిల్లా కౌన్సిల్ మెంబర్ రామచంద్రం,మాజీ జడ్పీటీసీ, జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ, మహిళ మోర్చా అధ్యక్షురాలు తీగల జయశ్రీ, సీనియర్ నాయకులు జవ్వాజి తిరుపతి గౌడ్,పురుషోత్తం రావు,జింక వెంకటి,బైర గోని సురేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,దుర్గం తిరుపతి, ఆకుల నాగ రాజు, జలందర్, ఉపసర్పంచ్లు వెలిశాల శ్రీనివాస్, బిట్ల బాబు, ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రహదారి ప్రమాదాల నివారణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

రహదారి ప్రమాదాల నివారణకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్. లత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో పోలీస్, రవాణా, ఆర్టీసీ, వైద్య, విద్యా, సంక్షేమ శాఖలు, ఆర్ అండ్ బి, జాతీయ రహదారులు, మున్సిపల్, పంచాయతీ రాజ్ తదితర శాఖల అధికారులతో నిర్వహించిన రహదారి భద్రత వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్. లత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న రహదారి ప్రమాదాలపై సమీక్ష నిర్వహించి, ప్రమాదాలకు కారణాలు గుర్తించి వాటి నివారణకు తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా బ్లాక్ స్పాట్లను గుర్తించి అవసరమైన ఇంజినీరింగ్ మార్పులు చేపట్టాలని, వేగ నియంత్రణ, హెల్మెట్ సీటు బెల్ట్ వినియోగాన్ని కఠినంగా అమలు చేయాలని అన్నారు. వాహన దారులు ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, మద్యం సేవించి వాహనం నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రహదారి భద్రతా కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేయాలని సూచించారు.పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు రహదారి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై పోటీలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో గుర్తించిన 10 బ్లాక్ స్పాట్స్ ను పోలీస్, రవాణా, రహదారుల అధికారులు పరిశీలించి ఇంటర్ వెన్షన్స్ తయారు చేయాలని సూచించారు. రహదారులపై సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జనవరి 2026 చేపట్టనున్న రహదారి భద్రతా మాసోత్సవాలు నిర్వహణకు శాఖల వారిగా కార్యాచరణ తయారు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈ ఈశ్రీనివాస్, ఆర్ టి ఓ ఎన్ శ్రీనివాస్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ శ్రీనివాస్, డీఈవో కే రాము, ఈడీఎం మమత, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సర్పంచికి తుల ఉమ పరామర్శ

**సూర్య-కథలాపూర్**



మండలంలోని గంభీర్ పూర్ గ్రామ మాజీ సర్పంచ్ పోతు శేఖర్ను సోమవారం బిఆర్ఎస్ నాయకురాలు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షురాలు తుల ఉమ పరామర్శించారు. ఇటీవల ఆయన అక్క కొక్కుల మమత గుండె పోటుతో మరణించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు శీలం మోహన్ రెడ్డి, ఎగ్యారవు లింబాద్రి, ఉప సర్పంచి గండి తిరుపతి తదితరులు ఉన్నారు.

## కేజీ వీల్స్తో రోడ్డు పైకి వస్తే కేసులు నమోదు చేస్తాం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

రోడ్ల పై తిరిగే ట్రాక్టర్లు కేజీ వీల్స్ వాడకం నిషేధించామని,ఎవరైనా కేజీ వీల్స్ తో ట్రాక్టర్లను రోడ్లపై నడిపితే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. కేజీ వీల్స్ ట్రాక్టర్లతో రోడ్లపై నడపడం వల్ల రోడ్లు శాశ్వతంగా పాడవుతున్నాయని, గుంతలు అధికంగా ఏర్పడటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. రోడ్ల పై కేజీ వీల్స్ వాడకాన్ని పూర్తి స్థాయిలో నిషేధించామని కలెక్టర్ తెలిపారు. రోడ్ల పై కేజీ వీల్స్ ట్రాక్టర్ తో ప్రయాణిస్తూ దొరికితే మొదటిసారి 5000 రూపాయలు, రెండవసారి 10000 రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని, మూడవసారి దొరికితే సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి వాహనం సీజ్ చేయడం జరుగుతుందని, దీని పై రెవెన్యూ, పంచాయతీ రాజ్, వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉంటూ రోడ్ల పైకి వచ్చిన కేజీ వీల్స్ను వెంటనే జరిమానా విధిస్తూ, సంబంధిత చట్టం కింద కేసులు నమోదు చేయాలని పేర్కొన్నారు.

## గ్రామ సమస్యలను పరిష్కరించాలని వినతి

**సూర్య సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామ పంచాయతీ సమస్యలను పరిష్కరించాలని పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్యని కలవచర్ల నూతన సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి కోరారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి సోమవారం జిల్లా పంచాయతీ అధికారిని మర్యాదపూర్వకంగా కలిసి బోకే అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్గా ఎన్నికైన రేండ్ల శారద కుమారస్వామిని జిల్లా పంచాయతీ అధికారి అభినందించారు.

## ఘనంగా వాజ్పేయి జయంతి వేడుకలు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మై భారత్ ఆధ్వర్యంలో భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి జయంతి వేడుకలను సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన ఉపన్యాస పోటీలను నిర్వహించగా ఉపన్యాస పోటీలలో వాజ్పేయి దేశానికి చేసిన సేవలను దేశంలో అతను సాధించిన విజయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోన్ శెట్టి రాకేష్, మార్త రాజు, గుగ్గిల సాగర్, వంశీ, కళాశాల అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిఎం సుధాకరరావు సేవలు మరువలేనివి

**సూర్య సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ–3 డివిజన్ జీఎం నరేంద్ర సుధాకరరావు సేవలు మరువలేనివని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న అన్నారు. ఈ నెల 31వ తేదీ జిఎం నరేంద్ర సుధాకరరావు పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా కాంట్రాక్టు కార్మికులతో కలిసి ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న పూలమాల, బోకే, శాలువాలతో సత్కరించి వారి యొక్క అభిమానాన్ని తెలియచేసారు. ఈ సందర్భంగా జిఎం నరేంద్ర సుధాకరరావు కాంటాక్ట్ కార్మికులతో వారి యొక్క ఉద్యోగ భద్రత , వేతనాలు, రైతుల అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికులు మోహన్, తిరుపతి, రవి, రమేష్, రజిత, లక్ష్మి, రాణి, రేణుక, అనిల్, సంతోష్, నరేష్, కనుక లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో యూరియా కొరత లేదు

## - జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్



**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జిల్లాలో యూరియా కొరత లేదని, సమృద్ధిగా నిల్వలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రోజు మండల ప్రత్యేక అధికారులు, టాస్క్ ఫోర్స్ టీములు, డివిజన్ ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ప్రతి రోజు ఉదయం 6 గంటల నుంచే యూరియా అమ్మకాలు ప్రారంభించాలని సూచించారు. ప్రతి స్టాక్ పాయింట్ వద్ద ప్రారంభ, ముగింపు నిల్వలను ప్రజలకు స్పష్టంగా కనిపించేలా బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి విక్రయ కేంద్రం వద్ద అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయడం తో పాటు అవసంమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. జిల్లాలో సహకార శాఖల ద్వారా సరిపడా కేంద్రాలున్నాయని, అదనంగా కావాల్సిన విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో ఏఆర్ఎస్కే, డీసీఎంఎస్, ప్యాక్స్, రిటైలర్ల కేంద్రాలలో యూరియా విక్రయాలు జరుగుతున్నాయని తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ స్పష్టంచేశారు. యూరియా పంపిణీ ప్రక్రియ పారదర్శకంగా ఉండేలా ప్రజలకు స్పష్టంగా కనిపించే విధంగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఏదేని సమాచారం కొరకు సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు.

# 'ఖని'లో పోలీసు నాకాబంది

**సూర్య-గోదావరిఖని**

పట్టణంలో చైన్ స్నాచింగ్, దొంగతనాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడంతో పాటు గంజాయి, గుట్కా, కలప వంటి నిషేధిత వస్తువుల అక్రమ రవాణాకు చెక్ పెట్టేందుకు సోమవారం పోలీసులు ఫైవింక్లయిన్ సెంటర్, విఠల్ నగర్, తిలక్ నగర్ డౌన్, తిలక్ నగర్, రమేష్ నగర్, చంద్ర శేఖర్ నగర్, సంతోష్ నగర్, ద్వారకానగర్ నాకాబంది నిర్వహించి వాహనాలు తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో పెద్దపెల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసిపి ఎం.రమేష్ పాల్గొని వాహనాలను తనిఖీ చేయడం కనిపించింది. నాకాబందీ సమయంలో అనుమానిత వ్యక్తులు, అనుమానాస్పద వాహనాలను ఆపి సమగ్రంగా తనిఖీలు నిర్వహించారు. వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఫిట్నెస్,



పొల్యూషన్ వంటి ధ్రువ పత్రాలను పరిశీలించారు. డ్రంక్ అండ్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ లేని వారు, వాహన ధ్రువ పత్రాలు లేని వారిపై పోలీస్ అధికారులు కేసులు నమోదు చేశారు. 80 ద్విచక్ర వాహనాలు, 6 ఆటో లు, 3 కార్లలకు జరిమానా విధించి ఆ వాహనదారులకు రోడ్డు సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన డిసిపి అవగాహన కల్పించారు. అదేవిధంగా వాహన దారుల వివరాలు, వారు వెళ్లే ప్రదేశం వివరాలు, వాహనాలలో ఉన్న వారి వివరాలు తెలుసుకోవడం జరిగింది. శాంతి భద్రతల పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధానికి సంబంధించి ఈ నాకాబంధి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని డీసీపీ తెలిపారు. ఈ ప్రక్రియను నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా డిసెంబర్ 31 రోజు కూడా నిర్వహించడం జరుగుతుందని, రాత్రి 10 గంటల తరువాత స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యులతో ఇంట్లో జరుపుకోవాలని, అనవసరంగా రోడ్లపైకి వచ్చి వాహనదారులకు ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తిస్తే చట్ట పరిధిలో కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ తనిఖీల్లో వందమందికి పైగా పోలీసులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ ఇండ్ల పంపిణీ చేయాలి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్లలో కట్టిన 205 డబుల్ బెడ్ రూమ్ లు పాడైపోతున్న అర్హులైన ఇల్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం అందించడం లేదనీ,వెంటనే పంపిణీ చేయాలి లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్ హెచ్చరించారు.సిరిసిల్ల బివై నగర్ లోని అమృతలాల్ శుక్లా కార్మిక భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్ మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణంలోనీ ఇల్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ అందించాలని ప్రభుత్వం సిరిసిల్ల పట్టణం శాంతినగర్ లో 205 డబల్ బెడ్ రూమ్ లు నిర్మించి ఇప్పటికీ నాలుగు సంవత్సరాలు కావస్తున్నా వాటిని పంపిణీ చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. గత ప్రభుత్వం హాయంలో రెండు సంవత్సరాలు గడిచింది ఆ సందర్భంగా టిఆర్ఎస్ ప్రభుత్వం 105 మంది అర్హులను గుర్తించి పేర్లు ప్రకటించి ఇల్లు పంపిణీ చేయకుండా కాలయాపన చేయడం వలన వారికి అన్యాయం జరిగిందన్నారు.ఇల్లు వస్తాయని సంతోషపడ్డ వారికి చివరికి దుఃఖం మిగిల్చిన పరిస్థితి గత బిఆర్ఎస్ ప్రభుత్వం కల్పించిందని, ప్రభుత్వం మారి 2 సంవత్సరాలైనా ఇప్పటికి వాటిని పంపిణీ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్భయోగంగా ఉండడంతో ఇండ్లు కూలిపోయే ప్రమాదానికి చేరుకున్నాయని అన్నారు.వెంటనే అర్హులైన వారందరికీ ఇండ్ల పంపిణీ చేయాలని రమేష్ డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి, జవ్వాజి విమల,కోడం రమణ,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అన్నదాస్ గణేష్,జిందం కమలాకర్,సామల కవిత,సందుపట్ల పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.

## రామగిరి మండలంలో నేతల ముందస్తు అరెస్టులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో రామగిరి మండలంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సోమవారం తెల్లవారు జామున రామగిరి పోలీసులు పలువురు బీఆర్ఎస్ నాయకులు, ఆశా వర్కర్లను ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ ఘటన స్థానికంగా రాజకీయ కలకలం రేపింది.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతులను అణిచివేసేందుకు ముందస్తు అరెస్టులకు పాల్పడుతోందని ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా విమర్శించారు. ప్రజా ప్రతినిధులు, నాయకుల మనోభావాలను దెబ్బతీసేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని వారు ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో నిరసన వ్యక్తీకరణకు హక్కు ఉందని, శాంతియుతంగా తమ డిమాండ్లు వినిపించాలనుకున్న నాయకులు, ఆశా వర్కర్లను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పలువురు నాయకులు వ్యాఖ్యానించారు. ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా రానున్న రోజుల్లో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ ముందస్తు అరెస్టులపై స్పందించిన పోలీసులు, శాంతిభద్రతల పరిరక్షణ కోసమే ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ముందస్తు జాగ్రత్త చర్యలుగా అరెస్టులు చేశామని స్పష్టం చేశారు.



## తెలంగాణ చౌరస్తా లో సులబ్ కాంప్లెక్స్‌ను నిర్మించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ లోని తెలంగాణ చౌరస్తాలో సులబ్ కాంప్లెక్స్ ను నిర్మించాలని ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావుకి పన్నూరు 4వ వార్డు మెంబర్ తన్నీరు ప్రదీప్ వినతిపత్రం అందజేశారు. ఇటీవల జరిగిన ప్రధాన రహదారి రోడ్డు వెడల్పులో తెలంగాణ చౌరస్తా వద్ద గల సులభ్ కాంప్లెక్స్ ను పూర్తిగా తొలగించారని, ఈ సులభ్ కాంప్లెక్స్ తొలగించడం షాపింగ్ యజమానులకు, ప్రజలకు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. అదే విధంగా ఇక్కడే బస్ స్టాండ్ ఉందని, కావున ఈ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సులభ్ కాంప్లెక్స్ నిర్మించగలరనీ వినతి పత్రంలో పేర్కొన్నారు. అదే విధంగా బోరింగ్ లను ఏర్పాటు చేయాలని కోరారు.

## టెట్ పరీక్షల కేంద్రాలను సమీప జిల్లాలోనే నిర్వహించాలి

**- టిఆర్‌టిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయికృష్ణ**

**సూర్య - కథలాపూర్**



రాష్ట్రంలో నిర్వహించనున్న టెట్ పరీక్షల కేంద్రాలను సమీప జిల్లాలోనే కేటాయించాలని సోమ వారం టి ఆర్ టి ఎఫ్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బేతి సాయి కృష్ణ ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదారాబాద్, ఖమ్మంలో జనవరి 3 నుండి 20 వరకు జరిగే టెట్ పరీక్షలకు 70కి పైగా ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు పాల్గొనే అవకాశం ఉందని, పరీక్షా కేంద్రాలను సుదూర ప్రాంతాల్లో కేటాయించడం వల్ల ఉపాధ్యాయులు, ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని అన్నారు.వాహనాల్లో అక్కడికి చేరుకోవడం, వసతి ఏర్పాటు చేసుకోవడం భారం అవుతుందని అన్నారు.ఇబ్బందులను పరిగణనలోకి తీసుకొని తక్షణమే సమీప జిల్లాలోనే పరీక్షా కేంద్రాలను కేటాయించేలా పాఠశాల విద్యా శాఖ తక్షణ చర్యలు తీసుకోవాలని,పరీక్షలు రాసే ఉపాధ్యాయులకు ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

## ఆరెకటిక నూతన పాలకవర్గ స్వీకార మహోత్సవం

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల ఆరెకటిక నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం సోమవారం ఘనంగా నిర్వహించారు. అధ్యక్షులుగా గజబింకార్ మహేందర్ కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.సిరిసిల్ల ఆరెకటిక నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం సిరిసిల్ల చేనేత వస్త్ర వ్యాపార సంఘ భవనం ఘనంగా జరిగింది.ఎన్నికల అధికారి బియ్యంకార్ శ్రీనివాస్ నూతన పాకవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం వారికి పూల మాలలు శాలువలతో ఘనంగా సత్కరించారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ధర్మారం గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన మిరియాల్ కార్ బాలాజీ, తంగళ్ళపల్లి వార్డు సభ్యులు గజబింకార్ సంతోష్‌లను ఘనంగా సన్మానించారు. ఆరెకటిక సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శిగా భుజంకార్ కరణ్ లాల్, కోశాధికారిగా గజబింకార్ నాగరాజు,ఉపాధ్యక్షులుగా దశరథం, బాబు, శరత్,సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి ఆంకర్ అఖిల్ లు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆరెకటిక సంఘం రాష్ట్ర నాయకులు గజబింకార్ రాజన్న,చందు,కుల బాంధవులు పాల్గొన్నారు.

## ఘనంగా జిఎం సుధాకరరావు కి సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావును ఎస్సీ, ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం (140/2018) రామగుండం ఆర్జీ 3 వైస్ ప్రెసిడెంట్ బత్తుల శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ ఆన్తోటి నాగేశ్వర రావు, లైసెన్ ఆఫీసర్ గడిపల్లి మహేష్, కేంద్ర కమిటీ సభ్యులు ఇరుగురాల శ్రీనివాస్, ఎస్సీ సీనియర్ నాయకుడు కనుకుంట్ల బానేష్, ఎస్ అండ్ పిసి జమేదార్ మనీష్ విక్టర్, సెంట్రల్ కమిటీ మొగిలిపాక రవి, బ్రాంచ్ కార్యదర్శి ప్యాగ శైలేజ, బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వంగపండ్ల సుమన్, బీసీ నాయకుడు, ఏఎల్ పి ఫిట్ కార్యదర్శి ఎం.శంకర్, దయాల్ శర్మ, ఎస్సీ సభ్యులు నక్క రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాగు నీటి ఇబ్బందులు లేకుండా కాలువల మరమ్మతులు చేపట్టాలి

## - యావర్ రోడ్డు విస్తరణ త్వరితగతిన చేయండి - అసెంబ్లీలో ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**



నియోజకవర్గంలో అనేక సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం హైదరాబాదులో అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో ఎమ్మెల్యే జగిత్యాలలో పెండింగ్ లో ఉన్న పలు పనులను సమస్యలను లేవనెత్తారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల మున్సిపల్ అతి పురాతన మున్సిపాలిటీ అని పట్టణ కేంద్రంలోని ప్రధాన రహదారి యావర్ రోడ్డు ను 60 ఫీట్ ల నుండి 100 ఫీట్ లకు విస్తరణ చేయటం జరిగిందన్నారు. 2021లో 100 ఫీట్ లకు యావర్ రోడ్డు మాస్టర్ ప్లాన్ చేయటం జరిగిందనీ ముఖ్య మంత్రి మున్సిపల్ శాఖ మంత్రి యావర్ రోడ్డు విస్తరణ అతి త్వరలో చేయాలని సభ అధ్యక్షులు ద్వారా కోరారు. జగిత్యాల ఇరిగేషన్ ఎక్కువ ఉన్న ప్రాంతం కమాండ్ ఏరియా ప్రాంతం కావడం వలన రైతులకు సాగు నీటి ఇబ్బందులు లేకుండా కాలువల మరమ్మతులు చేపట్టాలని సభలో కోరారు.జగిత్యాల,మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రాతినిధ్యం వహించే ధర్మపురి నియోజకవర్గాలకు సంబంధించి రోల్లవాగు ప్రాజెక్ట్ అటవీ అనుమతలు రాక గేట్ల బిగింపు ఆలస్యం అవుతుందన్నారు. ముఖ్యమంత్రి ,ఇరిగేషన్ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని సభాధ్యక్షుల ద్వారా కోరారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.

# జనరల్ స్థానాల్లో బహుజనుల విజయం మార్పుకు నాంది

## - డాక్టర్ తిరుపతయ్య

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో బహుజనులు విజయం సాధించడం ప్రజల్లో వస్తున్న మార్పుకు నాంది అని మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని హుజురాబాద్ క్లబ్లో పంచాయతీ ఎన్నికల్లో మండలంలో గెలిచిన సర్పంచులకు, ఉప సర్పంచులకు బిసి ప్రజాస్వామిక ఉద్యమ వేదిక ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ తిరుపతయ్య మాట్లాడుతూ అనాదిగా సమాజంలో రిజర్వేషన్ల లో మాత్రమే బిసిలు, ఎస్సీలు, ఎస్టీలు పోటీ చేయాలనే ఆలోచన ఉండేదని, దాన్ని మార్చివేసి ఈసారి పంచాయతీ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో బహుజనులు విజయం సాధించారని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం బిసి ఉద్యమం బాగా ఊపొందుతుందని, ఈ నేపథ్యంలో ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు కల్పించకపోవడం వల్ల చాలా మందికి అవకాశాలు రాలేదని అన్నారు. కానీ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో జనరల్ స్థానాల్లో పోటీ చేయడానికి బహుజనులు ముందుకు రావడం శుభ పరిణామం అన్నారు.హుజురాబాద్ మండలంలో 20 స్థానాలకు గాను 15 స్థానాలు బహుజనులు విజయం సాధించడం అభినందనీయమని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వం తప్పనిసరిగా బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. న్యాయవాది ముక్కెర రాజు మాట్లాడుతూ జనరల్ స్థానాల్లో విజయం సాధించిన అభ్యర్థులు తమ పరిపాలన సామర్థ్యం ద్వారా ప్రజల మన్నలను పొందాలన్నారు. ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ మాట్లాడుతూ జనరల్ స్థానాల్లో విజయం సాధించిన బహుజనులు అభినందనీయులని, వారి తెగువ చూసి త్వరలో జరిగే ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో ఎక్కువ శాతం బహుజనులు పోటీకి ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఇటీవల విజయం సాధించిన సర్పంచ్, ఉప సర్పంచులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిసి ప్రజాస్వామిక ఉద్యమ వేదిక కన్వీనర్ సాదుల రవీందర్ బాబు, భీమోజు సదానందం, పొడిశెట్టి వెంకట్రాజం, గాలిబు అమరేందర్, వనజ పటేల్, వేల్పుల రత్నం, ఖాలీద్ హుస్సేన్, ప్రశాంత్ గౌడ్, రామంచ భరత్, పాక సతీష్, వేల్పుల ప్రభాకర్, రామ్ రాజేశ్వర్, డిష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 8 పాఠశాలలకు స్వచ్ఛ పాఠశాల అవార్డు

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లాలోని ఎనిమిది పాఠశాలలకు స్వచ్ఛ పాఠశాలల అవార్డు ను కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం అందజేశారు. స్వచ్ఛత అంశంలో ఉత్తమ పనితీరు కనబరిచిన 8 పాఠశాలలకు జిల్లాస్థాయి అవార్డులను, ప్రశంస పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు స్వచ్ఛ పాఠశాల కార్యక్రమం కింద 6 ముఖే అంశాలలో స్వీయ మదింపు (Self Rating) నిర్వహించుకున్నాయని కలెక్టర్ తెలిపారు. అనంతరం సంబంధిత మార్గదర్శకాలకు అనుగుణంగా పాఠశాలలను బయటి వారి నుంచి తనిఖీ చేయించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన 8 పాఠశాలలకు జిల్లా స్థాయి స్వచ్ఛ పాఠశాల అవార్డులు ప్రధానం చేయడం జరిగిందని అన్నారు. త్రాగునీటి వసతి, మరుగుదొడ్లు మూత్రశాలల నిర్వహణ, విద్యార్థులకు చేతులు పడుకోవడానికి సౌకర్యాలు, పాఠశాల పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పై విద్యార్థుల ప్రవర్తన అవగాహన, మిషన్ లైఫ్ కార్యక్రమాలు (ఏకో క్లబ్ గ్రీన్ క్లబ్బు మొక్కల పెంపకం ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన) ఇటువంటి అంశాలను పరిశీలించి స్వచ్ఛ పాఠశాలలను ఎంపిక చేసామని అన్నారు. స్వచ్ఛ పాఠశాల ఎంపిక కార్యక్రమం ద్వారా పాఠశాలలో హైజిన్ ఆరోగ్యం పర్యావరణ పరిరక్షణపై అవగాహన మరింత మెరుగుపడిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీ.ఈ.వో శారద, AMO Dr.పి.యం. షేక్,CMO కవిత,సంబంధిత ప్రధానోపాధ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# మామిడిపల్లి రామాలయంలో ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లు

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలం మామిడిపల్లి లోని శ్రీరామాలయంలో ముక్కోటి ఏకా దశి సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పా ట్లు చేపట్టారు.

# చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

## - బిజెపి పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఉన్న చౌరస్తాలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు దుమల శ్రీకాంత్ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఉన్న చౌరస్తాలో ఛత్రపతి శివాజీ మహారాజు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ బిజెపి పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దుమాల శ్రీకాంత్ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజు కేవలం ఒక రాజు మాత్రమే కాదు,భారతదేశ ఆత్మ గౌరవానికి, స్వాభిమానానికి,ధైర్యానికి ప్రతీక.ధర్మం,న్యాయం, ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పరిపాలించిన మహానుభావుడు.అలాంటి మహావీరుని విగ్రహం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేయడం ద్వారా యువతకు స్ఫూర్తిదాయమని, దేశభక్తి భావాలు మరింత బలపడతాయని అన్నారు.ప్రతిరోజూ వేలాది మంది ప్రజలు, విద్యార్థులు,యువకులు ఈ చౌరస్తా గుండా ప్రయాణిస్తుంటారని అక్కడ ఛత్రపతి శివాజీ మహారాజు విగ్రహం ఏర్పాటు అయితే అది కేవలం ఒక విగ్రహం కాకుండా త్యాగం, ధైర్యం,స్వదేశాభి మానం,పరాక్రమానికి నిలువెత్తు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ నాయకులు అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్, ప్రధానకార్యదర్శి మెర్గు శ్రీనివాస్,మొర రవి,మొర శ్రీహరి,సూరం వినయ్,గాలి శ్రీనివాస్,దూడం సురేష్,సిద్ధి దేవరాజు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్ల పట్టివేత

**సూర్య - కథలాపూర్**

మండలంలోని గంబీర్ పూర్ గ్రామ శివారులో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్లను సోమ వారం పట్టుకున్నట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు. రెండు తిప్పర్ల యజమానులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# కూచిపూడి నృత్యంలో... "కార్తీక" ప్రతిభ

## - గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో దక్కిన చోటు

**సూర్య, సెంటినరీ కాలనీ**



హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో ఈ నెల 27న నిర్వహించిన కూచిపూడి నాట్య ప్రదర్శనలో కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామానికి చెందిన ఉద్దమారి శంకర్ - లావణ్యల కుమార్తె "కార్తీక " పాల్గొని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించింది. కార్తీక గత కొంత కాలంగా కూచిపూడి నృత్యంలో అద్భుత ప్రదర్శనలతో రాణిస్తుంది. మంచిర్యాల జిల్లా మందమర్రి లోని మోడల్ స్కూల్ లో 7 వ తరగతి చదువుతుంది. అదే మందమర్రి లోని శ్రీ సాయి నాట్య కళా నిలయం లో కార్తీక మూడు సంవత్సరాల గా గురువు అశ్విని ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యంలో శిక్షణ పొందుతోంది. ఈ నెల 27న హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన సామూహిక కూచిపూడి నృత్య పోటీల్లో పాల్గొని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో స్థానాన్ని సంపాదించింది. గిన్నిస్ బుక్ స్థానం సంపాదించడం తో పాటు సర్టిఫికెట్ పతకాన్ని సాధించి కూచిపూడి నృత్యంలో అద్భుత ప్రదర్శనతో మండలానికి వన్నె తెచ్చింది. గచ్చిబౌలి వేదికగా 7 వేల మంది చిన్నారులు ప్రదర్శించిన సామూహిక నృత్య పోటీల్లో కార్తీక ప్రతిభ చూపి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్లను సొంతం చేసుకోవడం పట్ల తల్లిదండ్రులు శంకర్-లావణ్యలు హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందం, కమాన్ పూర్ మండలంలోని ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు అభినందనలు తెలియజేశారు.

# ఉద్యోగ విరమణ పొందనున్న జిఎం దంపతులకు ఆత్మీయ సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**




సింగరేణి సంస్థ రామగుండం-3 ఏరియా లోని సి.హెచ్.పి ఆవరణ ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా ఈ నెల 31న ఉద్యోగ విరమణ పొందనున్న రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, సేవా అధ్యక్షురాలు నరేంద్ర అలివేణి- సుధాకర రావులను సిహెచ్ పి డిజిఎం కాశీ విశ్వేశ్వర రావు, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, అన్ని విభాగాల ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిఎం నరేంద్ర సుధాకరరావు మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి చేయడం ఎంత ముఖ్యమో దానిని రవాణా చేయడం అంతకంటే ముఖ్యమని, ఉద్యోగులందరూ మంచి క్రమశిక్షణ, మంచి నైపుణ్యం కలిగిన వారని, అందరూ కలిసి కట్టుగా పనిచేసి నిర్దేశించిన బొగ్గు రవాణా లక్ష్యాలను భద్రతతో సాధించుకోవాలని, సంస్థకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి కృషి చేయాలని అన్నారు. నాకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు గంధం శ్రీనివాస్, కిషన్ నాయక్, ఏరియా ఇంజనీర్ వి.వి.సుధాకర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రవీణ్ వి పాంటింగ్, మేనేజర్ రావుల పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

## - ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ప్రజావాణి అర్జీలు సకాలంలో పరిష్కరించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సిరిసిల్ల సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి, త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మొత్తం దరఖాస్తులు 146 వచ్చాయి.రెవెన్యూ శాఖకు సంబంధించి 69, జిల్లా పంచాయతీ అధికారి, గృహ నిర్మాణ శాఖకు 13 చొప్పున, ఉపాధి కల్పన అధికారికి 9, ఎండీ సెస్ 8, జిల్లా సంక్షేమ శాఖ అధికారి, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్లకు 4 చొప్పున, జీజీహెచ్ సూపరింటెండెంట్, డీసీఎస్ఓ డీఈఓ, నీటి పారుదల శాఖకు 2 చొప్పున, సీపీఓ, డీఏఓ, ఈఈ పీఆర్, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, ఎంపీడీఓ ముస్తాబాద్, వేములవాడ, ఎల్లారెడ్డిపేట, డీఆర్డీఓ, డీఎస్ సీడీఓ, డీటీఓ, డీవైఎస్ఓ, లీడ్ బ్యాంక్ మేనేజర్, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, ఎస్పీ, జడ్పీ ఆఫీస్, ఎస్డీసీకి ఒకటి చొప్పున వచ్చాయి.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

# మద్యం వద్దురా.. జీవితం ముద్దురా

## - అవగాహన మానవహారం

**సూర్య కామారెడ్డి టౌన్**

సోమవారం రోజున కామారెడ్డి జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆవరణంలో సోషల్ వర్క్ విభాగం ఆధ్వర్యంలో మద్యం వద్దురా జీవితం ముద్దురా....! అనే అంశం పై మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే కిష్టయ్య పాల్గొని మాట్లాడుతూ.. డిసెంబర్ 31 కాలమానిక సంవత్సర ముగింపు.. పురస్కరిం చుకొని పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించుకు ంటూ.. ముఖ్యంగా సమాజంలో ఉన్న యువత, విద్యార్థులు, మద్యం మత్తుకు, మాదకద్రవ్యాలకు, అలవాటు పడి వారి జీవితాల




పైన నియంత్రణ కోలిపోయి, జీవితాంతం శిక్ష అనుభవిస్తున్నారని, మత్తు అంటే ఆనందం కాదని, ప్రమాదపు అంచున నిల్చడమే అని, ఇలాంటి వాటికి బానిస అయిన వాళ్ళు, తమ జీవిత ఆశయాన్ని నెరవేర్చు కోకపోవడమే కాకుండా, వాళ్ల తల్లిదండ్రుల తీరనీ శోకానికి కారణం అవుతున్నారని అన్నారు. అదేవిధంగా మత్తు అంటే సరదా కాదని, అనారోగ్యాన్ని కొనితెచ్చుకునే వరద, అని...ఈ కొత్త సంవత్సరం నుంచైనా జీవితంలో కొత్త కొత్త లక్ష్యాలను పెట్టుకొని వాటిని సాధించడానికి మంచి మార్గంలో వెళ్లి ఉన్నత స్థానంలో ఉండాలని యువతకు వారు మార్గ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్క్ విభాగపు అధ్యాపకులు డా. జి. రమేష్, డా. పి. బీ. సత్యం, డా. బాలాజీ. డా. మల్లేశం, మరియు సోషల్ వర్క్ విద్యార్థులు, డిగ్రీ విద్యార్థు, ఎన్సిసి విద్యార్థులు, పాల్గొని విజయవంతం చేశారు.

## పశు పోషకులు నట్టల నివారణ మందులను తప్పనిసరి వేయించాలి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

గ్రామంలోని గొర్రెల, మేకల పశు పోషకులు నట్టల నివారణ మందులను జీవాలకు వేయించాలని కాల్వ శ్రీరాంపూర్ సర్పంచ్ బంగారి రమేష్ అన్నారు. సోమవారం మండల కేంద్ర మైన కాల్వ శ్రీరాంపూర్ లో గ్రామ సర్పంచ్ బంగారి రమేష్ ఆధ్వర్యంలో మేకల, గొర్ల నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నట్టల ప్రభావంతో జీవాలకు అనారోగ్యం వస్తుందని నివారణ మందులు వాడడంతో పాటు సంపదకు భద్రత కలుగుతు ందన్నారు. నట్టల ప్రభావంతో జీవాల ఆరోగ్యం దెబ్బతిని ఉత్పత్తి తగ్గే ప్రమాదం ఉందని, జీవాలు



ఆరోగ్యంగా ఉండడమే కాకుండా రైతులకు కలిగే ఆర్థిక నష్టం గణనీయంగా తగ్గుతుందని పశు పోషణతో ఉత్పత్తి పెరుగుతుందని వారు తెలిపారు. పశువుల ఆరోగ్య పరిరక్షణకు నివారణ చర్యలు ఎంతో అవసరమని ఇటువంటి కార్యక్రమాలు పెంపకదారులకు ఉపయోగకరం గా ఉంటాయన్నారు. మండల పశు వైద్యాధికారి గండు సురేష్ మాట్లాడుతూ నట్టల ప్రభావంతో జీవాల ఆరోగ్యం దెబ్బతిని ఉత్పత్తి తగ్గే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ఈనెల 23 నుంచి ప్రారంభమైన నట్టల నివారణ కార్యక్రమం 10 రోజులపాటు కొనసాగుతుందని మండలం లోని అన్ని గ్రామాలలో నట్టలమందు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ గండు సురేష్, సర్పంచ్ బంగారి రమేష్, ఉప సర్పంచ్ గోలి సుధాకర్, వార్డ్ సభ్యులు సొన్నాయి టెంకం అనిత - అన్వేష్ , కొంతం సంధ్య- మధుకర్, కానుగంటి రాజేందర్, సిబ్బంది రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదాత కుటుంబానికి జ్ఞాపకను అందజేసిన సదాశయ ఫౌండేషన్ సభ్యులు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన సందుపట్ల ఓదెలు నేత్రదాత సంస్కరణ సభను నిర్వహించి సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు కుటుంబ సభ్యులకు జ్ఞాపికను అందజేసి అభినందనలు




తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మాచారి, సర్పంచ్ బంగారి రమేష్, నేత్ర అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించినారు. సదాశ య ఫౌండేషన్ జ్ఞాపికను భార్య లక్ష్మీ, కుమారులు లక్ష్మి నారాయణ, మొగి లి, రాయమల్లు, కూతుర్లు మల్లీశ్వరి, వరలక్ష్మి లకు జ్ఞాపికను అందజేసి అభినందనలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు క్యాతం మల్లేశం, ఉపసర్పంచ్ గోలి సుధాకర్, నరేష్, శ్రీనివాస్, శ్రీకాంత్,సదాశయ ఫౌండేష న్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ,ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు రమేష్ ,జిల్లా గౌరవ అధ్యక్షులు లగిశెట్టి చంద్రమౌళి, పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రెటరీగా తాత రవి యాదవ్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామాని కి చెందిన తాత రవి యాదవ్ తెలుగు ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ స్టూడియో సెక్టార్ సెక్రటరీగా ఎన్నిక య్యారు.రెండుమార్లు ఎన్నికైనట్లు తాత రవి యాదవ్ తెలిపారు. తెలుగు సినీ ఇండస్ట్రీలో టెక్నీషియన్ గా జీవితం ప్రారంభించి అనేక మందికి జీవనోపాధి కల్పిస్తున్న తాత రవి యాదవ్ ఎన్నిక పట్ల పెగడపల్లి గ్రామ ప్రజలతోపాటు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## తాహసిల్దార్ ను సన్మానించిన మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ తాహసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న పుల్లూరి జగదీశ్వ రరావు కు డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి పొందినం దుకు మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్, మాజీ జడ్పీటీసీ వంగల తిరుపతిరెడ్డి, తో పాటు పలువు రు బిఆర్ఎస్ నాయకులు తాహసిల్దార్ ను శాలువాతో సన్మానించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాహసిల్దార్ జగదీశ్వరరావు పది నెలల్లోనే భూ సమస్యలు పరిష్కరిస్తూ ప్రజల రైతుల మన్ననలు పొందార న్నారు. రానున్న రోజుల్లో మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో డిప్యూటీ తాహసిల్దార్ గర్రెపల్లి శంకర్ గౌడ్, నాయకులు ఆడెపు రాజు, జూకంటి శిరీష, ఇబ్రహీం, కరుణాకర్, అడిగోపుల మోహన్, సాయి, కుంభం రాజు ఉన్నారు.

## అధికారులను మర్యాదపూర్వకంగా కలిసిన మంగపేట సర్పంచ్ శ్రీనివాస్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం మంగపేట నూతన గ్రామ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్ సోమవారం మండల అధికా రులను మర్యాదపూర్వకంగా కలిశా రు. ఈ సందర్భంగా



వారిని శాలువాలతో సత్కరించి స్వీట్లు పంచిపెట్టారు. సర్పంచ్ శ్రీనివాస్ తహసిల్దార్ కొల్లూరి జగదీశ్వర్ రావు, ఎంపీడీవో కలకోటి రామ్మోహన్ చారి, ఎస్సై సులువ వెంకటేష్ లతో పాటు పలువురు అధికారులను కలిశారు. ఆయన వెంట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షు డు సొన్నాయి టెంకం శివరామకృష్ణ, తదితరులు ఉన్నారు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన కంచర్ల సర్పంచ్

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని కంచర్ల గ్రామ సర్పంచ్ అరుణ స్వామి యాదవ్ సోమవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన అరుణ స్వామి గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి,పార్టీ నాయకులు ఉన్నారు

## డిపో మేనేజర్ ను కలిసిన సర్పంచ్

**సూర్య బీబీపేట్**




సోమవారం నాడు కామారెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ కార్యాల యం లో మేనేజర్ పి. దినేష్ కుమార్ ను బీబీపేట్ సర్పంచ్ ఎదుల్ల సద్విక సాయి నాథ్ కలసి బీబీపేట్ నుండి రాంరెడ్డి పల్లి కు బస్సు సౌకర్యం కల్పించి నందుకు కృతజ్ఞత తెలిపారు. అనంతరం మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. బీబీపేట్ నుండి హైదరాబాద్ కు వయా రామాయంపేట్ మీదుగా బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రజల సౌకర్యాలు మేరకు ఉప్పర్పల్లి, ఇస్సానగర్ గ్రామ ప్రజలకు సౌకర్యం ఉంటుందని సూచిం చారు. అంతేకాకుండా కామారెడ్డి నుండి బీబీపేటకు రాత్రి 7.30 నుండి 9.30 బస్సు సర్వీసును వేయాలని కోరారు. డిపో మేనేజర్ సానుకూ లంగా స్పందించారని తెలిపారు.

## నీటి విడుదల కోసం వినతి పత్రం

**సూర్య బీబీపేట**

మండలం కేంద్రం లో పెద్ద చెరువు పూర్తిస్థాయిలో నిండి నందున రైతుల కోరిక మేరకు యాసంగి పంటకు నీటి విడుదల కోసం ఇరిగేషన్ దోమకొండ, బీబీపేట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రవళిక కు స్థానిక సర్పంచ్ ఎదుల్ల సద్విక సాయినాథ్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.



## సర్పంచులను ముందస్తు అరెస్ట్

**సూర్య బీబీపేట**



బీబీపేట్ మండలంలో సోమవారం నాడు సర్పంచ్ సమస్యల కొరకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమనికి ముందస్తు చర్యగా బీబీపేట్ మాజీ సర్పంచ్ తేలు లక్ష్మీ సత్యనారాయణ, సీతారాంపల్లి సర్పంచ్ నాంపల్లి లను ఉదయం ముద్దస్తూ అరెస్ట్ చేసి స్థానిక బీబీపేట పోలీస్ స్టేషన్ కు తరలించారు.వారు మాట్లాడుతూ గత తెలంగాణ ప్రభుత్వం లో చేసినటువంటి పనులకు గాను డబ్బులు రాకపోవడంతో ఈరోజు సర్పంచ్ ఫోరం పిలుపుమేరకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం ఉన్నందున మమ్ములను ఉదయం అరెస్టు చేయడం జరిగింది.

# ముగిసిన వాలీబాల్ సంబరం

## - గంజాయి రహిత సమాజమే లక్ష్యం - సిపి గౌస్ ఆలాం

**సూర్య, శంకరపట్నం**



గంజాయి రహిత సమాజమే లక్ష్యం అని సిపి గౌస్ ఆలాం పేర్కొన్నారు. శంకరపట్నం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాల వేదికగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ సోమవారం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది. ఈ క్రీడా పోటీల్లో మండలంలోని వివిధ గ్రామాల నుండి 16 జట్లు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నాయి. మైదానంలో హెూరాహెూరీగా సాగిన ఈ పోరులో జట్లు తమ ప్రతిభను చాటాయి. ప్రథమ బహుమతి కేశవపట్నం జట్టు, ద్వితీయ బహుమతి మొలంగూర్ జట్టు,తృతీయ బహుమతి తాడికల్ జట్టు గా నిలిచాయి. ఈ ముగింపు కార్యక్రమానికి కరీంనగర్ పోలీస్ కమిషనర్ (సీపీ) గౌస్ ఆలాం ముఖ్య అతిథిగా విచ్చేశారు. విజేతలకు బహుమతులు అందజేసిన ఆయన, క్రీడాకారులతో కలిసి కాసేపు వాలీబాల్ ఆడి వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సిపి గౌస్ ఆలాం మాట్లాడుతూ జిల్లాను గంజాయి, మాదకద్రవ్యాల రహితంగా మార్చడమే పోలీసు శాఖ లక్ష్యం అని, దీని కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలి అన్నారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలపై పోలీస్ శాఖ ఉక్కుపాదం మోపుతోందని, యువత మత్తుకు బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. గంజాయి వినియోగం లేదా అమ్మకాలపై సమాచారం ఉంటే 1908 టోల్ ఫ్రీ నంబర్కు లేదా డయల్ 100కు ఫిర్యాదు చేయాలని హుజురాబాద్ ఏసిపి మాధవి సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రెయినీ ఐపీఎస్ సోహమ్, హుజురాబాద్ రూరల్ సిఐ పులి వెంకట్ గౌడ్, కేశవపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆడబిడ్డ పెళ్లికి మేనమామ కట్నంగా 5016లు అందిస్తా...

## - ఆడపిల్ల పుడితే 5016 సాయం అందిస్తా - గ్రామంలో బెల్ట్ షాపుల నిర్మూలనకు కృషి చేస్తా
## - ఇందిరా నగర్ గ్రామ సర్పంచ్ అవుదుర్తి రాం కిషన్ - పదవీ బాధ్యతల స్వీకరణ సందర్భంగా నిర్ణయం

**సూర్య, తిమ్మాపూర్**



ఇందిరా నగర్ గ్రామంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తానని గ్రామ సర్పంచ్ అవుదుర్తి రామ్ కిషన్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా మొదట గ్రామంలో ఆడబిడ్డ పెళ్లికి 5016 అందిస్తానని ప్రకటించారు.సోమవారం తిమ్మాపూర్ మండలం ఇందిరానగర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్గా రామ్ కిషన్ పాలకవర్గ సభ్యులు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మీడియాతో రామ్ కిషన్ మాట్లాడుతూ గ్రామంలో యువత పెడదారి పట్టకుండా బెల్టు షాపులను నిర్మూలిస్తానని పేర్కొన్నారు. గ్రామంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు ఉన్నాయని, ఈ అంశంలో కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా గ్రామంలో ప్రమాదవశాత్తు ఎవరైనా మృతి చెందుతూ 5000 ఆర్థిక సాయం అందిస్తానని తెలిపారు. దీంతో పాటు గ్రామంలో ఆడపిల్ల జన్మిస్తే ఆ కుటుంబానికి 5016లు అందజేస్తానని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అన్నింటిని గ్రామస్తుల సహకారంతో నెరవేరుస్తానని రామ్ కిషన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాంకిషన్, ఉప సర్పంచ్ అలువాల ఫనీత్, పాలకవర్గ సభ్యులను పలువురు నాయకులు గ్రామస్తులు ఘనంగా శాలువాలతో కప్పి సన్మానించారు.



## వీణవంక మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా

# గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఏకగ్రీవ ఎన్నిక

**సూర్య, వీణవంక**



వీణవంక మండల సర్పంచుల ఫోరం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని 16 మంది సర్పంచులు సమావేశమై లక్ష్మక్కపల్లి గ్రామ సర్పంచ్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ను మండల సర్పంచుల ఫోరం అధ్యక్షు నిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే హిమ్మత్ నగర్ గ్రామ సర్పంచ్ జడల శ్రీకాంత్ను ప్రధాన కార్యదర్శిగా నియమించారు.

**- సమస్యల పరిష్కారమే లక్ష్యం - గెల్లు శ్రీనివాస్**

ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ...తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన సర్పంచులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని సర్పంచుల సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల సాధనకు నిరంతరం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.తన ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కుటుంబ సభ్యులకు, వివిధ పార్టీల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు, ఎండి సాహెబ్ హుస్సేన్, డైరెక్టర్ సునీల్, ఐలయ్య యాదవ్, ఎల్లారెడ్డి, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు వీరయ్య, సర్పంచులు చంద్రమౌళి, అందే శ్రీమతి కుమార్, మాతాజీ, బిజెపి నాయకులు చొప్పరి సారయ్య, ఎల్లారెడ్డి, కిరణ్ శ్రీనివాస్, జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సారంగాపూర్లో సర్పంచ్ ఫోరమ్ కమిటీ ఏర్పాటు

**సూర్య, సారంగాపూర్**



సారంగాపూర్ మండలం సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా కోనాపూర్ గ్రామ సర్పంచ్ ఆకుల రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం సారంగపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో కార్యవర్గాన్ని గౌరవ అధ్యక్షులు బాస మహేష్ ప్రకటించారు. ఉపాధ్యక్షుడిగా చెకుట అరుణ, జనరల్ సెక్రటరీగా భూక్య భారతి, జాయింట్ సెక్రటరీగా కొత్తూరి పుష్పనాథ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గడ్డం గంగారాం, కన్వీనర్గా చెట్లపల్లి రమ, వర్కింగ్ ప్రెసిడెంట్గా దామెర రుషేంద్ర, కో-కన్వీనర్గా మల్యాల జ్యోతిని ఎన్నుకున్నారు.

## కలెక్టర్‌ను కలిసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జి.సుజాత

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా నియమితులైన డా. జి సుజాత జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విధులు సమర్థవంతంగా నిర్వర్తించి వైద్య ఆరోగ్యశాఖకు గుర్తింపు తేవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ

**- ప్రభుత్వం అందిస్తున్న మందులను జీవాలకు తప్పకుండా వేయాలి.**
**- సుందరగిరిలో ప్రారంభించిన సర్పంచ్ జంగ శిరీష రెడ్డి**

**సూర్య -చిగురుమామిడి**



చిగురుమామిడి:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గొర్రెలకు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయా పశువుల పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,సుందరగిరి సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణ రెడ్డి తెలిపారు.మండలంలోని సుందరగిరి గ్రామంలో సోమవారం గొర్రెలకు,మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని వారు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహించే పశు వైద్యశిబిరాలను వాటి యజమానులు సద్వినియోగం చేసుకోవాలని,పశువులకు వచ్చే వ్యాధుల నివారణకు యజమానులు నట్టల నివారణ టీకాలు వేయించాలని సూచించారు.గ్రామాల్లో నిర్వహించే శిబిరాల్లో టీకాలు వేయించినట్లయితే వ్యాధులు ప్రబలకుండా ఉంటాయన్నారు. సుందరగిరి గ్రామంలోని 2062జీవాలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేసినట్లు చిగురుమామిడి మండల పశువైద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మెడబోయిన రాజు, వార్డు సభ్యులుఎనగందుల రాజేశ్వరి,యాదవ సంఘం అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య,మాజీ ఉపసర్పంచ్ జీల సంపత్,నూనెగొప్పుల ఐలయ్య,జీల చంద్రమౌళి,జీల సమ్మయ్య, జీల పెద్ద సంపత్, జీల రాజేశం, పాశం సంపత్,వైద్య సిబ్బంది జేరిపోతుల శ్రీనివాస్,సత్యం, గోపాలమిత్ర కుమార్,యాదవ్ సంఘం సభ్యులు గొర్రెల కాపర్లు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల సిబిఎస్ఈలో ఘనంగా అయ్యప్ప స్వాముల అల్పాహార విందు

**సూర్య, కొత్తపల్లి**




స్థానిక సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల సి బి ఎస్ ఈ మరియు పారడైజ్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం అయ్యప్ప స్వాములకు ప్రత్యేక అల్పాహార విందు కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

**- కార్యక్రమ విశేషాలు:**

ముఖ్య అతిథి: విద్యాసంస్థల చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి, స్వాములకు స్వయంగా సపర్యలు చేశారు. మత సామరస్యానికి ప్రతీకగా విద్యాసంస్థల ఆవరణలో ఈ కార్యక్రమం నిర్వహించడం విశేషం.భక్తి పారవశ్యం: 17వ పడి పూర్తి చేసుకున్న సీనియర్ స్వామి కె.మల్లారెడ్డి గారి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. స్వాములందరూ కలిసి అయ్యప్ప నామస్మరణతో, భజనలతో పాఠశాల ప్రాంగణాన్ని భక్తిమయం చేశారు. భజన కార్యక్రమం అనంతరం విచ్చేసిన భక్తులకు, అయ్యప్ప స్వాములకు విద్యాసంస్థల తరపున రుచికరమైన అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డా.పి.ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం తమకు ఎంతో సంతోషాన్నిస్తుందని, అయ్యప్ప స్వాముల ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఇతర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా వైద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ జి. సుజాత

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా నూతన వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ సుజాత సోమవారం బాధ్యతలు స్వీక రించారు. వైద్య సిబ్బంది నూతన డిఎంహెచ్వోగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ సుజాతకు పుష్పగుచ్ఛాన్నీ అందజేసి అభినందనలు తెలియజేశారు. ఇటీవల గుండెపోటుతో హఠాన్మరణం చెందిన డాక్టర్ ఆకుల శ్రీనివాస్‌కి శ్రద్ధాంజలి ఘటిస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.